శ్రీ

శ్రీనివాసశతకము

గ్రంథకర్త:

నారాయణం రామానుజాచార్యులు

VICTORY PRESS, REPALLE.

ప్రకటన

నాచేరచింపఁబడి ముద్రణమునకు సిద్ధముగనున్న గ్రంథములు.

"సుచంద్ర" (నాటకము) ఇందలియితివృత్తము విచిత్రమైనది.
శృంగార రసరంజితము.

"వీర బభ్రువాహన" (నాటకము) భారతకథ,
వీరరసాలంకృతము.

"క్షీరాబ్ధికుమారీ శతకము"

నారాయణం రామానుజాచార్యులు,
ఉల్లిపాలెం (రేపల్లెతాలూకా)

శ్రీరస్తు

శ్రీ

శ్రీనివాసశతకము

గ్రంథకర్త:

శ్రీ. ఉ. ప్ర. శ్రీమాన్

నారాయణం రామానుజాచార్యులు,

ఉల్లిపాలెం. (రేపల్లె తాలూకా.)

ఇయ్యది

రేపల్లె విక్టరీ ముద్రాక్షరశాలయందు ముద్రితమై

గ్రంథకర్తచేఁ బ్రకటింపఁబడినది.

ప్రథమ ముద్రణము 500 ప్రతులు.

సర్వస్వామ్య సంకలితము]

[వెల రు 0-12-0 లు.

30-9-1946

శ్లో॥ గుణదోషౌబుధోగృహ్ణన్నిందుక్ష్వేళావివేశ్వరః ।
శిరసాశ్లాఘతేపూర్వంపరంకంఠేనియచ్ఛతి ॥

శ్లో॥ సహజాన్ధదృశస్స్వదుర్ణయే
పరదోషేక్షణదివ్యచక్షుషః
స్వగుణోచ్చగిరోమునివ్రతాః
పరవర్ణగ్రహణేష్వసాధవః ॥

చదువరులు తప్పొప్పులపట్టికలోని సవరణములను గ్రంథమందుఁ
జేర్చుకొన ప్రార్థితులు.

విన్నపము

ఈ శతకమునంగల కవిత్వ దోషములం బరిత్యజించి గుణ లేశములనే స్వీకరించుటకై విద్వత్కవీంద్రమండలము మాటిమాటికి నభ్యర్థింపఁబడుచున్నది.

మఱియు, ధర్మకార్యము లన్నమాత్రముననే ద్రవ్యవంతులకైనను బహుళముగా వెనుకంజ వేయుటయే ముఖ్య కర్తవ్యమని యుపదేశించుచున్న వర్తమానకాలమునంగూడ దృణీకరించి, తమయౌదార్యాది సకలసద్గుణసముదాయమున కాదర్శముగ, నేతద్గ్రంథ ముద్రణమునకై తగిన విరాళముల నొసంగి, నన్నుఁ బ్రోత్సహించినట్టియు, శ్రీమద్భగవద్భాగవత కైంకర్య నిష్ఠ స్వాంతులైనట్టియు, నాకత్యంత ప్రియమిత్రులైనట్టియు బ్రహ్మశ్రీ పాలపర్తి రామయ్యగారికిని, శ్రీయుత వల్లభనేని కుటుంబరామయ్యగారికిని, శ్రీయుత సబ్బినేని చినవీరయ్యగారికిని, శ్రీయుత వల్లభనేని పురంధరామయ్యగారికిని శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుండై, శేషాచల శిఖరోపరిభాగమున వేంచేసియున్న శ్రీ శ్రీనివాస భగవానుఁ డవిచ్ఛిన్నైశ్వర్యాయురారోగ్య పుత్ర పౌత్రాది నానావిధోప భోగ్యాభివృద్ధులం బ్రసాదించి రక్షించుచుండుఁగాక, యిట్టి మహోపకారమొనర్చిన ద్రవ్యదాతలయెడ నేను సదా కృతజ్ఞుఁడననియును ఇందుమూలముగా విన్నవించుకొనుచున్నాఁడను.

వ్యయనామ సం॥ర విజయదశమి,
స్థిరవారము, 5-10-46.
ఉల్లిపాలెం. (రేపల్లె తాలూకా)

ఇట్లు
గ్రంథకర్త,
నారాయణం రామానుజాచార్యులు.

శ్రీరస్తు.

శ్రీ శ్రీనివాసశతక

ముద్రణద్రవ్యదాతల శుభనామములు

(రేపల్లె తాలూకా సజ్జావారిపాలెం కాపు
రస్తులు) శ్రీయుత వల్లభనేని పున్నయ్యగారి
కుమారుడు కుటుంబరామయ్యగారు రు 150—0—0

(రేపల్లె తాలూకా ఉల్లిపాలెం కాపురస్తులు)
శ్రీయుత సబ్బినేని పిచ్చయ్యగారికుమారుడు
చినవీరయ్యగారు రు 100—0—0

(రేపల్లె తాలూకా సజ్జావారిపాలెం కాపు
రస్తులు) శ్రీయుత వల్లభనేని పెదఅచ్చయ్య
గారి కుమారుడు పరంధరామయ్యగారు రు 40—0—0

(డిటో గ్రామ కాపురస్తులు) బ్రహ్మశ్రీ వేద
మూర్తులయిన పాలపర్తి రామయ్యగారు రు 10—0—0

మొత్తము (మూడువందల రూప్యములు) రు 300—0—0

శ్రీనివాస శతకమునుగూర్చి

పండితాభిప్రాయములు.

గుంటూరుజిల్లా, పొన్నూరు దేవస్థానం సంస్కృత కళాశాలా పండితులును, శతావధానులును, చతుర్విధ కవితాధురీణులును, శ్రీరామదాసచరిత్రాద్యనేక దివ్యాంధ్ర ప్రబంధ నిర్మాణకర్తలును అగు బ్రహ్మశ్రీ వేదమూర్తులైన చల్లా పిచ్చయ్యశాస్త్రిలవారి యభిప్రాయము.

శ్రీ శ్రీనివాస పరబ్రహ్మణేనమః

సీ॥ శ్రీశైలిమధురత, ♦ వృత్తికల్పన, శయ్య,
యుత్పత్తి, శక్తి మ ♦ హోదయంబు
భావం, బలంకృతి, ♦ పాక, మారీతి, రస
పారవశ్యతయును ♦ బరిఢవిల్లు
నీకైతపదపూజ ♦ నీకేజలక్ష్మియై
యుద్యానమునఁ దూఁగు ♦ టూయెలయయి
గళమునహారమై ♦ కయిఁదళ్కుటద్దమై
కన్దామరలఁబచ్చ ♦ కప్పురమయి
తే॥ గీ॥ శ్రీనివాసుని సతము రం ♦ జింపఁజేయుఁ
గాఁత సత్సంతతి శ్రీసు ♦ ఖంబుపొంటె
ధీర! "నారాయణా"న్వయ ♦ దీప! మధుర
వచన! "రామానుజాచార్య" ♦ వల్గురచన.

దేవస్థానం,సంస్కృత
పాఠశాల,పొన్నూరు.
9—12—1945

ఇట్లు,
చల్లా పిచ్చయ్యశాస్త్రి,
శతావధాని.

గుంటూరుజిల్లా, రేపల్లెపుర నివాసులును, విద్వాన్, ప్రౌఢకవి, మధురకవీత్యాది బిరుదాంకితులును, శ్రీమదఖండిత మహాలక్ష్మీప్రసన్నులైన శ్రీ శ్రీ శ్రీ ఉత్తరవల్లూరు రాజావారి సంస్థాన పండితులును, అష్టావధానులును, శ్రీకృష్ణతులాభారాద్యనేకాంధ్ర గ్రంథకర్తలును, శ్రీమదుభయవేదాంత ప్రవర్తకులును అగు శ్రీమాన్ పంచాంగం వేంకట రామానుజాచార్యులవారి యభిప్రాయము.

శ్రీ సీతారామచంద్రపరబ్రహ్మణేనమః

సీ॥ గంభీరచతురవా ♦ గ్గుంభనత్భైర్యాది
జృంభణంబులు వోలె ♦ డంబుమీర
నిందాస్త్రవంబర ♦ మిందకుమారక
పాలయుల్కులకుఁ గ్రొత్త ♦ పాలుపుందెలుప
ప్రౌఢవక్రోక్తుల ♦ వసధరాకామినీ
కిలికించితంబౌచు ♦ వలపులొలయ
సరసమాధుర్యప్ర ♦ సాదకారీతులు
దివ్యోపభోగ్యవ్ర ♦ తతినిరహింప

తే॥ గీ॥ శ్రీనివాసుని నిత్యల ♦ క్ష్మీనివాస
దివ్యసాన్నిధ్యవైభవా ♦ ధికతనాంత
రంగికైకాంతసేవాత ♦ రంగితమయి
శ్రీనివాసాఖ్యశతకంబు ♦ సిరివహించె.

సీ॥ వైఖానసాభిఖ్య ♦ శాఖాల సత్సూత్ర
రేఖాప్రవర్తక ♦ ప్రేమవర్తి!
నారాయణోపాహ్వ ♦ సారాస్వయూధ్ధితు
పారరశ్మ్యాయిత ♦ చారుమూర్తి!
బభ్రువాహా, సుచంద్ర, ♦ విభ్రమనాటకా
దభ్రశర్త్యాప్త ♦ శుభ్రకీర్తి!
కన్నగాగాధీశ ♦ చన్నకేశవపద్మ
నిలయాభిమతిశత ♦ నిహ్నుతార్తి!
తే॥ గీ॥ సాధువృత్త్యగదంకార ♦ చక్రవర్తి!
కృతకృధాలోభమోహాహ్వై ♦ కృతనివర్తి!
రామదేశిక నరసమాం ♦ బామహాప్ర
తావళిస్ఫూర్తి! రామాను ♦ జార్యమూర్తి!

రేపల్లె,
5—9—1943.

ఇట్లు,
పంచాంగం వేంకటరామానుజాచార్యులు

శ్రీమత్పీఠికాపుర మహారాజ సంస్థాన పరిషత్పండితవరేణ్యులును, తర్క-వేదాంత విద్యావిశారదాది బిరుదావళీవిరాజమానులును అగు బ్రహ్మశ్రీ వేదమూర్తులైన వసుమూర్తి సుబ్రహ్మణ్యశాస్త్రులవారి యభిప్రాయము.

శ్రీరస్తు.

శ్రీమద్వేదమార్గేత్యాది ప్రవర్తకులైన శ్రీమాన్ నారాయణం రామానుజాచార్యులవారిచే రచియింపబడిన

శ్రీనివాస శతకమును ఆమూలాగ్రముగా వినియున్నాడను. ఇందుకవిగారు శ్రీ శ్రీనివాసుని లీలలను భక్త్యావిష్ట హృదయులై ముచ్చటగా వర్ణించియుండిరి. పోతన, ధూర్జటి ప్రభృతి మహాకవులు రచించిన శతకములనుబట్టిచూడ నాంధ్ర వాఙ్మయములో శతకమొక్కటియే యుత్కృష్టస్థాన మాక్రమించుకొనఁ దగియున్నది. భావోద్రిక్తుఁడయినకవి స్వీయ భావ సంపద నిందు వ్యక్తీకరింపఁ గల్గును. ఆధునికులలోఁ గొందఱు తమ యవిశ్వాసమునకు శతకములను విరగాఁ జేసినైచి విచ్చలవిడి వ్రాసి యెల్లో పద్యములల్లి, శతకముల విలువను జెడఁగొట్టిరి; కాని, ఇందీకవివరులు తమ యపూర్వ భావ ప్రపంచమును మృదుమధురపదగుంఫితముగానొనర్చిరి. ద్రాక్షా పాకవిలసితమై, శయ్యాగుణభూషితమై, ధారావాహినియగు నిందలి శైలి కడుంగడు ప్రశంసనీయము. ఇది సమస్త మాన వాదరణ పాత్రమై వన్నెకెక్కఁగల దనుటలో సందియమిసుమంతయేనియును లేదు.

పిచ్చికలపాడు అగ్రహారం,
గన్నవరం తాలూకా
ౘ 14—9—46.

ఇట్లు,
వసుమర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి.

శ్రియైనమః

శ్రీ

శ్రీనివాసపరబ్రహ్మణేనమః

శ్రీమద్విఖనస మహాగురవేనమః

శ్రీ

శ్రీనివాస శతకము

శ్రీవనజాలయా ♦ సేవితాంఘ్రి సరోజ
కలిసాధ్వసాక్రాంత ♦ కల్పభూజ
మార్తాండ శతకోటి ♦ మహితదీప్తికలాప
నవనవోన్మీల నా ♦ సుందరూప
శంఖచక్రగదా సి ♦ శార్ఙ్గకీలితహస్త
ఘనరిపుధ్వస్త లో ♦ కప్రశస్త
నిఖిలవేదాంతైక ♦ నిలయాంతర విహార
రమణీయ కౌస్తుభ ♦ రత్నహార

తే॥ గీ॥ రవిసుధాకరనయన శ్రీ ♦ రాబ్ధిశయన
ప్రథితమునిగేయ మామక ♦ భాగధేయ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 1

సీ॥ నారదవీణా ని ♦ నాద సంతతమోద
భస్మీకృతాఖిల ♦ భక్తఖేద
సురసిన్నగాకరి ♦ శోభితశ్రీపాద
హృతసోమకాధీన ♦ వితతవేద
దత్తదానవనతి ♦ చిత్తదీర్ఘవిషాద
మునిమండలాహ్లాద ♦ ముక్తఖేద
సర్వలోకక్షేమ ♦ సర్గభంగవినోద
భవముఖ్యగీర్వాణ ♦ భద్రవాద

తే॥ గీ॥ సజ్జనశ్రీదకృతకల్మ ♦ షప్రమాద
సమయమిదికాద నన్గావ ♦ జాలిలేద
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 2

సీ॥ అఖిలలోకపవిత్ర ♦ హరినీలమణిగాత్ర
వందారునుతిపాత్ర ♦ వనజనేత్ర
విష్టరశ్రవణ శ్రీ ♦ విష్టపాభరణ ని
ర్దుష్టరక్షణచణా ♦ నిష్టహరణ
కరుణాలవాల శ్రీ ♦ తరుణీవధూలోల
శరణార్థిజాల భా ♦ సురకపోల

సత్యవృత్తస్తోమ ♦ నిత్యమంగళధామ
పద్మావతీకామ ♦ భవ్యనామ

తే॥ గీ॥ బహుళసంకష్టనిదాన స ♦ ద్భక్త్యధీన
వివతుఁడనుగాన దయఁగనం ♦ బనికిరాన
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస

సీ॥ కంబమందెటులుండుఁ ♦ గన్గొందుననికదా
యసురాధిపుం డొక్కఁ ♦ డదటి చెప్ప
నుత్తరాగర్భమం ♦ దుండునాయనికదా
గురుకుమారుఁడు శౌర్య ♦ విరతుఁడయ్యె
నిటనున్న పాంచాలి ♦ నెటు గాంచుననికదా
దుశ్శాసనుఁడు ఠీవిఁ ♦ దొలఁగి చూచె
నలుగుటవనిమాని ♦ తెలియునాయనికదా
కురురాజు గుప్పునఁ ♦ గూలఁబడియె

తే॥ గీ॥ తాము వేంచేసియుండని ♦ తావు, తమకుఁ
దెలియరాకట్టి యర్థ మొం ♦ దేని గలదె
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 4

సీ॥ జననమందినతోడ ♦ జననీజనకులకు
నేకుమారుఁడు తత్వ ♦ మెఱుఁగఁజెప్పె
వికలమై భువిఁగూల ♦ శకటము నెగఁదన్ని
యేబుడుతఁడు మాత ♦ కేపుఁజూపె

నేడింభకుండంబ ♦ కీరేడు జగముల
నుదరంబునం జూపె ♦ సదయుఁడగుచుఁ
గట్టఁదెచ్చిన రజ్జుఁ ♦ గడమగుడం జేసి
యేసందనుఁడు తల్లి ♦ కితముఁగూర్చె

తే॥ గీ॥ అట్టి బాలుండవైన ని ♦ న్నఁటి తిరుగు
గొల్లపిల్లల సుకృతమే ♦ కోఁడియొకద
మధుమదవిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 5

సీ॥ బహుళకృతఘ్నుండైన ♦ భస్మాసురుం ద్రుంచి
కాత్యాయనీనాథుఁ ♦ గాచినావు
భాషాసతీక్రోధ ♦ భారము నడఁచి పి
లీలతోఁ జతురాస్యు ♦ నేలినావు
పృథుమహీజానికి ♦ బెదరియాక్రందించు
నమిమిషపతిఁ బ్రీతి ♦ మనిచినావు
కుండలంబులకునై ♦ దండిశత్రులఁ దున్మి
త్రిదశమాతకు నొగ్గిచ్చినావు

తే॥ గీ॥ సంఘకార్యంబులకుఁగాక ♦ స్వార్థసిద్ధి
కొఱకు నిన్నాశ్రయించరి ♦ సురలు గలరె
మధుమదవిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 6

సీ॥ నీయాజ్ఞఁగొనినవైన ♦ కేయుఁడప్రాకృత
మహితరత్నవితాన ♦ మండితంబు

తపసీయశ్వంగాంచి ♦ తంబు చంపకశాల
హింతాలపున్నాగ ♦ దంతురంబు
కాంచనమయవృక్ష ♦ కలితంబపరిమేయ
సురతరుసముదయ ♦ శోభితంబు
శ్రుతిసుఖావహహంస ♦ శుకపికశారికా
కలనాదసంతాన ♦ సులలితంబు
శార్దూల సింహాగ ♦ జశ్రేష్ఠ మర్కట
ముఖమృగసంరావ ♦ ముఖరితంబు
సతతగాయత్కిన్న ♦ రతతిసమాక్రాంత
సానుదేశప్రభా ♦ మానితంబు
దివ్యమాణినికాయ ♦ దీపితఖనియుతం
బహిరతబృందార ♦ కాశ్రితంబు
సర్వపాపహారంబు ♦ సముదితవైభవ
పుణ్యతీర్థవితాన ♦ భూషితంబు
పరివారదేవతా ♦ పటలవిభ్రాజితం
బనుపమజలజాక ♦ రాంచితంబు
నగుచు శ్రీవైకుంఠ ♦ నగరంబునందుండు
క్రీడాద్రిభుజములం ♦ గీలుకొల్పి
భానుకోటిప్రభా ♦ భాసమానుండౌచు
నతితరజవముచే ♦ నవనిఁజేర్చి
మెచ్చి కృపామృతం ♦ బిచ్చి తచ్ఛేషాద్రి
శిఖరోపకంఠసం ♦ స్థితినిఁబొంది

పాల్పాటి శ్రీస్వామి ♦ పుష్కరిణీతట
　　దక్షిణాంశంబునం ♦ దనరుచున్న
మణిమయదివ్యవి ♦ మానరాజమునందు
　　సకలజీవతతిఁ బ్రోవఁ ♦ గుతుకమంది
దివ్యాయుధప్రభా ♦ దేదీప్యమానవి
　　గ్రహుఁడవై ధర్మధూ ♦ ర్వహుఁడవౌచు
వేంచేసియున్న నీ ♦ ప?శ్వైకరక్షణ
　　చణతహృద్వ్యగగో ♦ చరముగాదె

తే॥ గీ॥ బ్రహ్మరుద్రేంద్రులకునైన ♦ భవ్యచరిత
నిరతవాంఛితవందారు ♦ నిఖిలదురిత
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 7

సీ॥ మీనివాసంబులౌ ♦ మహితప్రతిష్ఠిత
　　వైకుంఠములకంటె ♦ వన్నెకెక్క
మంత్రతపోయజ్ఞ ♦ మహిమానురూపసం
　　సిద్ధిప్రదానస ♦ మృద్ధిమించి
సతతేహాకరఫల ♦ సాధనభూతమౌ
　　కవ్యతీర్థాళిచేఁ ♦ దేజరిల్లి
రాజ్యపుత్రసురూప ♦ రణవిజయాది కా
　　మ్యార్థదాయకమౌచు ♦ నతిశయించి

తే॥ గీ॥ ఉర్వి శ్రీవేంకటాఖ్యాన ♦ గోత్రమంబు
సిరిరహించుట కాము ♦ వేంచేయుగాఁక

మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస ౮

సీ॥ చింతితార్థప్రద ♦ శిలంబగుటఁజేసి
చింతామణియటంచుఁ ♦ జెప్పఁబడియె
జ్ఞానప్రదంబౌట ♦ నానామునీశ్వరుల్
గని యిది జ్ఞానాద్రి ♦ యనిరి మున్ను
నిఖిలతీర్థవితాన ♦ నిలయమైనకతనఁ
దీర్థాద్రియను పేరఁ ♦ దెచ్చుకొనియె
నిరతపుష్కరసరో ♦ వరయుతమౌటచేఁ
బుష్కరాద్రిపదంబు ♦ పొందువడియె

తే॥ గీ॥ ధర్మదేవతతపము వ ♦ ర్ధనముఁజెంద
వచ్చె ధర్మాచలాఖ్య నీ ♦ వసతి కహహ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస ౯

సీ॥ వృషభాఖ్యదైతేయ ♦ విభుఁడు నీతోఁ బోరి
కడఁ గతిజ్ఞానియై ♦ కమలనేత్ర
గర్హితంబైన యీ ♦ కాయమ్ము నే నొల్ల
సర్వేశ నన్ను నీ ♦ చక్రధారఁ
బొరిగొని నాపేరఁ ♦ బొనరు నీశైల
తల్లజముం జేయు ♦ దయవహించి
యని వేఁడ నీ వది ♦ విని యట్ల చేసినం
దున వృషభాద్రియుం ♦ చనఁగనయ్యె

తే॥ గీ॥ నొప్పఁ గనకాద్రి పేర నీ ♦ వున్న కొండ
కనకమయసానుచయముల ♦ కలిమి నొలయు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 10

సీ॥ నారాయణాఖ్యచే ♦ నలరెడు ద్విజుఁ డొక్కఁ
డతినిష్ఠతోఁ దపం ♦ బాచరించి
తనపేర విఖ్యాతిఁ ♦ గనునీనగోత్తమం
బఠించె నిన్నతఁ ♦ డందువలన
నారాయణాద్రి నా ♦ నామధేయముఁ జెందె
వైకుంఠపురినుండి ♦ వసుధమీఁద
వ్రాలినదగుటచేఁ ♦ గాలవేత్తలు దీనిఁ
బలికిరి వైకుంఠ ♦ పర్వతమని

తే॥ గీ॥ సకలభూలోకములకును ♦ సంజ్ఞ లొసఁగి
వెలయఁజేసెడు నీగిరి ♦ పేర్లెవయదె
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 11

సీ॥ ఆహిరణ్యకశిపుఁ ♦ డన దివి పుట్టు వై
తేయుని ప్రాణము ♦ ద్రీసి నీకుఁ
బరమభక్తుండైన ♦ ప్రహ్లాదు నేలుట
కై నృసింహాకృతి ♦ నవధరించి
తా నిందు వేంచేయ ♦ ధన్యాత్ములౌ మునుల్
సింహాచలంబనుచుఁ ♦ జెప్పిరింక

అంజనాదేవి యిం ♦ దతి ఘోరమౌ తపం
బాచరించి హనుమనిం ♦ గనిన సమయ

తే॥ గీ॥ మందు నిర్జరు లరుదెంచి ♦ యనిన కతన
నంజనాచలమయ్యె నీ ♦ యాశ్రయమ్ము
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 12

సీ॥ శ్రీవరాహక్షేత్ర ♦ చిహ్నితమౌటచే
నానెవరాహాద్రియం ♦ చఖిల జనము
ధర నీలుండనెడు వా ♦ నరపతి కిడి నిత్య
వాసమై నీలాద ♦ ఖ్యాతమునయ్యె
వేంకార మమృతధా ♦ రాంకితమగు బీజ
మైశ్వర్యవాచకం ♦ బటుకటపద
మెతద్ద్వయవికాన ♦ హేతువౌటం గని
వేంకటాద్రి యటంచు ♦ వేల్పులనిరి

తే॥ గీ॥ శ్రీనివాసుండవైనట్టి ♦ నీ నివాస
మట్టి విఖ్యాతిం బరంగుట ♦ యబ్బురంబె
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 13

సీ॥ తావకోత్ఖేలన ♦ స్థానంబగుటం జేసి
వైకుంఠనగరి ని ♦ వాసులెల్ల
రానందగిరి వరం ♦ బని రట్లు శ్రీదేవి
నిత్యమా యాద్రిపై ♦ నిలిచియుంట

ననిశము శ్రీప్రదం ♦ బై వెలుంగుచునుంట
నరసి తాసురసభ ♦ వాది నిఖిల
భక్తు లనిరి శబ్ద ♦ శక్తిచే యోగంబు
చేతను రూఢిచే ♦ శ్రీనగమని

తే॥ గీ॥ మొదల గరుడుండు భుజబల ♦ మున ధరిత్రి
కమరఁదెచ్చుట గరుడాచ ♦ లాఖ్యమయ్యె
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 14

సీ॥ ఆదిశేషుని యదు ♦ రావతారంబైన
దాటచే శేషాద్రి ♦ యనఁగ నొప్పెఁ
గల్పభేదంబుచేఁ ♦ గలవు నామములెన్ని
యేని ననంతుండ ♦ వైన నీకు
నావాసమై చెంద ♦ దా యేమి లెక్కకు
మిక్కిలియగా నాఖ్య ♦ లక్కజముగఁ
గాన నీ క్రీడాద్రి ♦ కలిమికి నీడెందుఁ
గలదు యీరేడు జ ♦ గంబులందుఁ

తే॥ గీ॥ దన్మహత్వ మెఱుంగఁగఁ ♦ ధాతృ ముఖ్య
సుర లశక్తులుగా రొకో ♦ వరగుణాఢ్య
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయ జయ ♦ శ్రీనివాస 15

సీ॥ సకలలోకైక ర ♦ క్షణచణత్వము నొంది
తత్కూటభాగమం ♦ దధి వసించి

కలికాలజనులకుఁ ♦ గల్పభూరుహమనఁ
దేజరిల్లెదు భవ ♦ ద్దివ్యపాద
సరసిజభక్తి నా ♦ స్వాంతమందున నిల్పి
చరితార్థుఁ జేయుమో ♦ చక్రహస్త
నీ మానసంబున ♦ నిర్హేతుకం బైన
దయఁ జూపవలెఁగాని ♦ దాసులయెడఁ

తే॥ గీ॥ దప్పులెంచుట తగవుగా ♦ దొప్పులెకల
చరితమేరికి నున్నదే ♦ జగమునందు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 16

సీ॥ శేషాచలారణ్య ♦ సీమ బాలుండవై
సంచరించుచు నొక్క ♦ శాఖక్రింద
మొదలనగ్నిష్టోమ ♦ ముఖ్యక్రతువులెల్ల
సమయమారసి చేయఁ ♦ జాలనైతి
మఱిఁ మడిదప్పని ♦ ప్పుడు దేవఋణమెట్లు
తీర్చెదనని పరి ♦ దేవనంబు
సేయుచుండిన ద్విజ ♦ శ్రేష్ఠునొక్కనిఁజూచి
యనుపమ కరుణార ♦ సార్ద్ర మాన
సుండవై తద్వృద్ధు ♦ సారిడిఁజేరి శుభోద
సంవత్సరసిద్ధ ని ♦ ర్ఝరిణినొకటి
దృగ్గోచరముఁజేసి ♦ దివ్యమాతతీర్థ
మునముంచి లేవఁదీ ♦ సిన మహాహ్లాజ్వ

లత్వ మొంది కుమార ♦ లక్షణ లక్షితుం
డై విరాజిలువాని ♦ కాక్షణంబె
బ్రహ్మాదులకు దు ♦ ర్లభంబగు భవదీయ
సందర్శన మొసంగి ♦ సౌమ్యయింక
సర్వేష్టులొావరించి ♦ సార్థేష్టుఁడవుకమ్మ
వలసినంతటి సిరి ♦ కలిగి శ్రీను
కాలంబుపోనంచుఁ ♦ బాలించునంతలో
దివిదుందుభుల్ మ్రోసె ♦ దిక్కులెల్ల
సుప్రసన్నంబులై ♦ శోభిల్లె సుమవృష్టిఁ
గురియించి దేవత ♦ ల్గుములుఁ గూడి
తత్ప్రస్రవణ మహ ♦ త్వముఁ గొనియాడి యిం
దవగాహనముఁ జేసి ♦ యవనిసుతుఁడు
నూఱేండ్ల వాఁడు కు ♦ మారుఁడైన కతన
నీరోజు మొదలు కు ♦ మారధార
యనఁగ విఖ్యాతి నొం ♦ దును లోకమందిది
మాసత్రయంబిందు ♦ మానవుండు
జితపంగుఁడై స్నాన ♦ మతులిత భక్తితో
ముమ్వేళలం జేసి ♦ ముప్పవీడి
షోడశాబ్దవయో వి ♦ శోభితుండయి చిర
సౌఖ్యం బనుభవించి ♦ స్వామి దయకుఁ

తే॥ గీ॥ పాత్రుఁడౌనని చనిరి నీ ♦ వత్సలతకు
నింత హద్దని కలదె యో ♦ గీశ్వరేశ

మధుసూదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 17

సీ॥ గానముసేయు నీ ♦ కథలు నిర్జర మానుల్
సూటిగా వీణలు ♦ గొట్టి మీటి
అవయవము నీసాయు ♦ మున సర్వదిక్కులం
గనెఁ బేరు విజయుఁడం ♦ చని కిరీటి
కడకంటి చూపుచే ♦ నిడె సిరిఁ గమలజా
దులకు నీయురమునం ♦ దనఁగల బోటి
అసురవైరులు గుండె ♦ లద్రువ బర్వుదుచుంద్రు
సైరింపలేక నీ ♦ సైన్యధాటి

తే. గీ॥ దేవ నీకడిగాపపో ♦ దివ్యకోటి
భువనరక్షణమందు నీ ♦ కెవరు సాటి
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 18

సీ॥ అర్థింప శ్రీనివా ♦ సాధ్వరి ప్రీతిమై
తలవంచితో మాలఁ ♦ దాల్చితీవు
తొండమాన్వసుమతీ ♦ శుండు గోరిన శంఖ
చక్రముల్గ్రహతో నా ♦ నంగితీవు
వేడిన గూనిగో ♦ విందునకై కాశి
వీడి గోష్ఠీపురి ♦ న్వాడిసితీవు
కచభారమూని శ్రీ ♦ కాకుళనగరినై
మానసేచ్ఛం దీర్పఁ ♦ గలిగితీవు

తే॥ గీ॥ ఎవరు నిన్నాశ్రయించి ని ♦ ర్వేలమైన
శుభవితానమునొందలే ♦ దభయవరద
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 19

సీ॥ ఫణిపతి భూధరం ♦ బున నందనాటవీ
ప్రాంతంబునం దన ♦ కాంతఁగూడి
త్రవ్వుచునతివిశా ♦ లతటాక మన్యసా
హ్యము లేక శ్రీమద ♦ నంతసూరి
పరిపూర్ణగర్భయా ♦ భార్యను మృద్భార
మరాన నియోగించి ♦ పూనితాను
ఖననము సేయు న ♦ క్కాంతాలలామ దు
ర్భగర్భఖేదమపనయిం ♦ పఁగఁ దలంచి
మాణవకుండవై ♦ మార్గమధ్యంబునం
బారాము చేతిమృ ♦ ద్భారమీవు
గైకొని యావలఁ ♦ గట్టవేయుచునుండ
పరిచూచి యొకదిన ♦ మస్మదీయ
కైంకర్యఫలభాగ ♦ కాముండవెవఁడవి
వగ్భక యని రోష ♦ మతిశయిల్లఁ
బలుకుచు వెన్వెంటఁ ♦ బల్విడి యవదార
ణముచేతఁ జబుకదే ♦ శము నవ్రేయ
రక్తధారాక్త వ ♦ స్త్రద్వయుండవునయ్యు
మానీంద్రదుర్లభం ♦ బైన దివ్య

మంగళాకృతిఁ జూపి ♦ సంగనుంగొని మాహీ
సురుఁడతిభీతితో ♦ శరణు శరణు
భక్తవత్సల! యంచుఁ ♦ బాదాంబుజములపైఁ
బడి శ్రుతిసూక్తులం ♦ బ్రస్తుతింప
నార్యమాభీష్టప్రియా ♦ కార్యాత్రయుని మోము
నందు లేనగవులు ♦ సందడిల్లఁ

తే॥ గీ॥ గరుణతోఁ బ్రోచినట్టి నీ ♦ పరమశాంత
భావ మేప్రొద్దు మమ్ముఁ గా ♦ పాడుఁగాక
మధుమదవిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 20

సీ॥ శంఖణుఁడాత్మతా ♦ జ్యముఁనొందె స్వామిపు
ష్కరిణీజలస్నాన ♦ ఫలము వలన
కాయరసాయనా ♦ ఖ్యాక తీర్థస్నాన
కలన మానులు దృఢ ♦ కాయులైరి
అస్థిసరోవరం ♦ బందు మునింగిన వీర
శర్మపురంధ్రి త ♦ తుణమె బ్రదికె
ఘోణతీర్థస్నాన ♦ పానాదికముల స
ర్వబద్ధుఁడమితవి ♦ రాగియయ్యె

తే॥ గీ॥ సకలమహిముల వెలయు ష ♦ ట్షష్టికోటి
తీర్థముల నొప్పుచుండుఁ ద్వ ♦ ద్విహ్వాతిధరము
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 21

సీ॥ నిన్ను శ్రీవసుమతీ ♦ నీళలే కాంతమ్మ
లందు సేవించుచు ♦ న్నట్టివేళ
వచ్చిన తొండమాన్ ♦ వసుధాధిపునిఁ గాంచి
సిగ్గిలి భార్గవి ♦ చేరెనురము
వసుమతి దాఁగొన ♦ వాపీనిలయమందు
శ్రీ మహానసమందు ♦ నుండె నీళ
దీర్ఘిక నెంకొన్న ♦ దేవికి నీవు దా
ల్చిన పుష్పమాలిక ♦ ల్చెందఁజేయు

తే॥ గీ॥ చందువట దాసులకు నీయు ♦ రందువలన
నలకులే కాలమందు నీ ♦ యావసథమున
మధుసూదనిరాస కోటిను ♦ న్మధవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస

సీ॥ కటితటఘటిత రు ♦ క్మవసనప్రభలతోఁ
గాంచీమణిద్యుతుల్ ♦ గ్రందుకొనఁగ
రమణీయ దివ్య ♦ హారావళి దీప్తితో
శ్రీవత్సఘనరుచి ♦ శ్రీనటింప
స్వమయూఖ జితవిద్యు ♦ దమలకుండలకాంతి
గండద్యుతులతోడ ♦ మెందుకొనఁగ
మణికిరీట గభస్తి ♦ మండలితో నీల
కుటిలాలకప్రభల్ ♦ గూడియాడ

తే॥ గీ॥ సేవసాయించి నను ధన్యుఁ ♦ జేయవేని
చేతునిందాస్తవంబు ని ♦ స్ఫీతిమాని

మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 23

సీ॥ సకలలోకవితాన ♦ జఠరమండవైయొకట-
మఱ్ఱియాకుననిల్చు ♦ మహిమయున్న
భువనకారణుఁడవై ♦ యవనియందొకయింతి
ముద్దులబిడ్డవౌ ♦ విద్దెయున్న
గో గోపకులఁగావఁ ♦ గొమరొప్ప వనవహ్నిఁ
బట్టి మ్రింగఁగఁజాలు ♦ ప్రతిభయున్న
నిందునందనక నీ ♦ వెంచఁ జూచినఁగాని
నిఖిల ప్రపంచంబు ♦ నిండియున్న

తే॥ గీ॥ నల్లమున నిన్ను ♦ వరిగింజముల్లుకన్న
హీనముగ నెంతు ♦ ననుఁ బ్రోవఁ బూనకున్న
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 24

సీ॥ శరణాగతుల సేమ ♦ మరయుదుననిపల్కి
సోమకుఁ బరిమార్చు ♦ టేమిఘనత
దాసదాసులమీఁద ♦ దయ యపారంబని
పౌలస్త్యుఁ ద్రుంచుట ♦ పాటికీర్తి
అనిసేయనని పల్కి ♦ ధ్యావగాతనయుపై
లంఘించుటెంతటి ♦ రాజనీతి
ననునమ్మఁ జెరుపనే ♦ ననుచు ఖల్లుకవాధు
తోఁ బోరు టేమంత ♦ దొడ్డతనము

తే॥ గీ॥ సమయసముచితశేముషీ ♦ జాయమాన
విభవుఁడవు నీవు నిన్నెట్లు ♦ విశ్వసింతు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 25

సీ॥ వెట్టిగొల్లలమధ్య ♦ వ్రేపల్లెలో నీవు
మాటసాగిన దొక్క ♦ పీటుగాదు
శాపమునందియున్న ♦ పాండవాగ్రజువీట
గణుతింపఁబడు టొక్క ♦ ఘనతగాదు
మధురాపురమునంద ♦ మాయికులౌవారి
చెంతఁ బెత్తన మొక్క ♦ వింతగాదు
ద్వారకానగరని ♦ వాసుల నాజ్ఞచే
నడిపించు టది యొక్క ♦ కడిమిగాదు

తే॥ గీ॥ తెల్విగల్గిన నీయందుఁ ♦ దిరముఁజేయు
మన్మనోవృత్తి నిఁక వేరు ♦ మాటలేల
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 26

సీ॥ నిత్యజాతుఁడవైన ♦ నీయందు సంపద
స్థిరమగు టతిచిత్ర ♦ తరముగాదె
రాజ్యభారం బూన ♦ రాని నీ కఖిల పృ
థ్వీశులు వశులౌట ♦ వింతగాదె
పెన్నిధివౌ నిన్నుఁ ♦ బిలిచి పిల్లల నిచ్చు
టవనీశు లమిత చో ♦ ద్యంబుగాదె

అల పితామహులతాత ♦ వైన నిన్బ్రోధాంగ
నలు గూడ టార్శ్చర్య ♦ కరముగాదె

తే॥ గీ॥ మాయయను దివ్యసాధన ♦ మహిమవలన
నిన్నిరవలాయెఁగాఁబోలు ♦ నేమిఘనత
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 27

సీ॥ అబ్ధిఁబుట్టిన లక్ష్మి ♦ యలముకోఁదగుఁగాక
గఁళమాప్రువినోటఁ ♦ దురుగఁదగున
బలిదానవుని సిరి ♦ కడయఁదగుంగాక
గురుసకంధత్వంబుఁ ♦ గూర్పనగునె
కౌరవబలమెల్ల ♦ ఖండింపఁదగుఁగాక
చేరి ధర్మజునిష్ఠఁ ♦ జెఱుపఁదగున
చెలఁగి చక్రము నీకుఁ ♦ జేబూవఁదగుఁగాక
యిలనన్నకాక రోక ♦ లీయనగున

తే॥ గీ॥ ఇట్టిచేష్టలు తాలికు ♦ లెటుసహింత్రు
స్వామి! నీవారుమతియును ♦ రేమొకాని
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 28

సీ॥ శిఖిపింఛమునువీడి ♦ క్షితితలాధిపుమాడ్కిఁ
జల రత్నమకుటంబుఁ ♦ దాల్చియున్న
గుఱిజదండలఁదీసి ♦ కువలయాధిపురీతి
వేడ్కతో మణిమాల ♦ వేసికొన్న

మునికోలవిడవాడి ♦ జననాయకునిభంగి
పాల్వార శాలాసి ♦ బూనియున్న
గోక్షీర పరిమళ ♦ గోపనముం జేసి
యపసిశువలె గంధ ♦ మలందుకొన్న

తే॥ గీ॥ ఎన్ని వన్నెలం జిన్నెలం ♦ బన్నుచున్న
గొల్లవాండవు కావను ♦ కొనుచుపున్న
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 29

సీ॥ గుణముమంచిదియైనం ♦ గోరిసీకియరే
ప్రముచ్చువైె భైష్మిని ♦ దెచ్చుటేల
సమకులంబేయైన ♦ సభంబూజసేయరే
తాంబూలమొసంగుచోం ♦ దగవులేల
రాణకలిగియున్న ♦ రాజులర్పించరే
కట్టుగుడ్డకుం జాకిం ♦ గొట్టనేల
పురుషమాత్రుండవైనం ♦ బూజోణులీయరే
యొక కురూపిణి గంధ ♦ మొసంగనేల

తే॥ గీ॥ తెలియవా మాకు నీ పెంపు ♦ తెంపు సొంపు
చలము కులమును "బిష్టపేిమణ"మికేల
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 30

సీ॥ చేరిమీాదుగం బుత్ర ♦ ఘాతమోర్చినసీకు
నాశ్రితులన నెంత ♦ యాదరంబొ

అనుఁగుఁజెల్లెల రతు ♦ లనుభవించిన నీకుఁ
బరకాంతలందెంత ♦ భక్తి కలదొ
స్వకులగురుద్వేషి ♦ చరణమంటిననీకుఁ
బెద్దలయెడనున్న ♦ ప్రీతియెంతొ
భ్రాతృగర్వము మాయఁ ♦ బన్ని త్రుంచిననీకు
మాదృశులందెంత ♦ మమత కలదొ

తే॥ గీ॥ తెలుపనక్కఱలేకయే ♦ తెలియుచుండె
గాసి నీ తత్వమెఱుఁగఁగా ♦ గలరెయొకలు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 31

సీ॥ వనవాసమొనరించు ♦ వనితను బ్రతిమాలి
కుండఁగడ్గిననీకుఁ ♦ గొనరిత్రావి
జన్మదరిద్రుడై ♦ శరణన్నజోగిని
లాలించిపృథుకము ♦ లొక్కరినమలి
కూడుగుడ్డలకునై ♦ గొల్లబోయునియింటఁ
బరిచర్యసేయుచు ♦ బసులఁ గాచి
పరికృతజాయాప ♦ హరణ దుఃఖమువాని
కులహీనఁగూడి ♦ యెంగిలిభుజించి

తే॥ గీ॥ అన్నిలోకంబులందు నీ ♦ కన్న స్వల్పుఁ
డెవఁడు లేడని పేర్వడి ♦ తెంతఘనత
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 32

సీ॥ పరులబిడ్డను దెచ్చి ♦ బలియిచ్చుటకు నిచ్చి
తల్లిదండ్రులవీడి ♦ తరలుటొకటి
శత్రుధాటికి నోడి ♦ మిత్రమండలిఁ గూడి
యుదధిలోఁ గాపురం ♦ బుండుటొకటి
గొల్లతేని కుమారి ♦ నల్లంబు వంగోరి
గోవధంబున కియ్య ♦ కొనుట దొకటి
మించుతీవలఁ బోలు ♦ చంచలాక్షుల చాలు
నుంచి యున్నకు వృద్ధ ♦ నోసఁగు టొకటి

తే॥ గీ॥ సకలభువనంబులందు నీ ♦ శక్తి ధైర్య
సాహసస్వాంత వృత్తులం ♦ జాటుచుండె
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 83

సీ॥ తండ్రి పుత్రునిఁబట్టి ♦ దండింపఁదగఁడొకో
దైత్యనాథుని జంపఁ ♦ దరము కేల
అన్నదమ్ములు వైర ♦ మందుట తగదొకో
వానరేంద్రుని గూల్పఁ ♦ బూననేల
అతివకుఁ బతిరహ ♦ స్యముఁ జెప్పఁ దగఁడొకో
చేరి పార్థుని వాంఛఁ ♦ జెరుపనేల
పౌండ్రు డద్వైతంబుఁ ♦ బడయుఁగాఁ దగఁడొకో
ద్వేషివై యతని వ ♦ ధింపనేల

తే॥ గీ॥ ఏమి పనులివ్వి మెచ్చుచే ♦ భూమియందు
నాటికొకఁడైన మాట లిఁ ♦ కేటికిపుడు

మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 34

సీ॥ పరజీవనంబులో ♦ బ్రదుకుచుండెదు నిన్ను
గోత్రవర్ధనుఁడంట ♦ గొప్పగాదె
గోగర్భమునుజీల్పఁ ♦ గోరుచుండెదు నిన్ను
బుధవసింహుఁడంట ♦ పటువుగాదె
ఉచ్చమెంతయులేక ♦ బిచ్చమెత్తెదు నిన్ను
రణవీరుఁడనియంట ♦ రాణగాదె
ఆఁడుదానికి నెప్పు ♦ డడుగుదాటని నిన్ను
బలశాలియనుచుంట ♦ కలిమిగాదె

తే. గీ॥ దొంగవైనట్టి నిన్బ్రబు ♦ ద్ధుండవంట
ఘనముగాదొకొ ♦ నీకల్కి తనముఁగప్పి
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 35

సీ॥ నినుఁ ద్రాళ్ళఁగట్టఁగా ♦ మను బ్రయత్నించడే
సభలోనఁ గౌరవ ♦ సార్వభౌముఁ
డదరకు గోపాల! ♦ యనుచుగద్దించడే
యనిమొనం జేదిధ ♦ రాధిపుండు
ఎందఁబోఁగలవు గో ♦ వింద! నిల్వుమటంచుఁ
గవియఁడే వెన్నంటి ♦ కాలయవనుఁ
డనరానిమాటల ♦ ననడె నిన్నుగరూశ
పతి విక్రమక్రమా ♦ ద్ధతి చెలంగ

తే॥ గీ॥ కాలవశమున మరణంబు ♦ కల్గెఁగాని
యెవఁడు నినులక్ష్యపెట్టె భూ ♦ ధవులలోన
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోల్లాస జయజయ ♦ శ్రీనివాస 36

సీ॥ నిన్నుముద్దిడనెత్తి ♦ కొన్నదానింబట్టి
కడఁద్రోసి ప్రాణము ♦ లార్పవలెనె?
ఒంటరిగానుండ ♦ నోపి మందంగూడి
చరియించులేఁగను ♦ జంపవలెనె?
క్రీడార్థి[illegible]మ్ముఁ ♦ గూడియుంచిన వర
డింభకుంబట్టి ఖం ♦ ఖండింపవలెనె?
ఎన్నియోతరముల ♦ కన్నఁ బూర్వమునుండి
యున్నమద్దులఁ గూలఁ ♦ ద్రన్నవలెనె?

తే॥ గీ॥ ఆదినుండియు నిట్టికృ ♦ త్యములెచేసి
తితకుఁదానందకుడు కార్య ♦ మేది చెప్పుము
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోల్లాస జయజయ ♦ శ్రీనివాస 37

సీ॥ ఇచ్చవచ్చినవారి ♦ యింట నిల్చుచుఁబోవు
చుండు నెల్లపుడు నీ ♦ సుందరాంగి
అఖిలలోకంబులం ♦ దస్థిరకార్యము
ల్చేసి జీవించు నీ ♦ [illegible]యుఁ
డొకనిఁజేపట్టి వే ♦ ఱొక[illegible]ఁ గాఁపురం
బొనరించి పుత్రులం ♦ గనెఁ గుమారి

దేవ, మానవ, పన్న ♦ గావళికన్యోన్య
విద్వేషముద్దెచ్చి ♦ పెట్టుఁబాత్రుఁ
తే॥ గీ॥ దనరె కులగోత్ర శూన్యుఁడ ♦ వహహా ! నీవు
విదితమయ్యెను మఃవంశ ♦ విభవమెల్ల
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 38

సీ॥ తండ్రియాజ్ఞను మాళిఁ ♦ దాల్చినవారిలో
నెవఁడు తల్లిని జంపె ♦ నేపుమీర
గురునియానతిఁ ద్రోసి ♦ యురుగనివారిలో
స్త్రీవధం బెవఁ డొన ♦ రించె జగతి
నేకపత్నీవ్రతో ♦ ద్రేకమానుషులలోఁ
బరకాంతనెవ్వఁడు ♦ పరిభవించె
చెలికాని సంప్రీతుఁ ♦ జేసినవారిలో
నెవఁడొయ్యకొాన వధ ♦ ద్యుత్రున కకట !
తే॥ గీ॥ నీవుగాకన్యుఁడీ లోక ♦ నిచయమందు
వేదవేద్యున కిటికి ♦ వగటుఁదనము?
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 39

సీ॥ మునివేషమున్బూని ♦ వనిఁ గాఁపురంబున్న
బరజీవహింసకై ♦ వెలిచినావె
సుగుణుండవని బుధు ♦ ల్బొట్టికొల్చుచునున్న
మర్కటసఖ్యంబు ♦ మానినావె

నిర్మోహుఁడని మును ♦ ల్నిను మెచ్చుకొనుచున్న
గొల్లకన్నెల వీడఁ ♦ గోరినావె
పరమవైదికులు నిన్ ♦ బ్రభువఁడనుచున్నఁ
పక్షపాతము మది ♦ వ్యాపినావె

తే॥ గీ॥ ఇట్టిగుణములుగలవార ♦ లెవ్వరైన
నవనిదుష్కీర్తిభాజులౌ ♦ టబ్బురంబె
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 40

సీ॥ మోసగాఁడవనిన ♦ రోసమున్నదెనీకు
బహుజారుఁడవటన్న ♦ భయముకలదె
భిక్షాశనుఁడవన్న ♦ బిడియముకలదొకొ
లంచగొండివనిన ♦ లాఘవంబె
మొండివాఁడవటన్న ♦ దండింప దొరఁకొన
వల్పుఁడవన్న నీ ♦ వలుగవెపుడు
చోరుండవనుచున్న ♦ మాటాడవేప్రొద్దు
గుణహీనుఁడవటన్న ♦ గినియవకట

తే॥ గీ॥ భక్తులేమన్ననిష్టమో ♦ శక్తిలేదొ
తెలిసికొనఁదిరికేటికి ♦ కలియుగమున
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస

సీ॥ చెట్టుచాటుననుండి ♦ కొట్టకేపోయిన
వాలిజీవముదీయ ♦ వశమగునొకొ

వాతాత్మజాతుండు ♦ దూతయే గాకున్న
సతిజాడఁ గన నీకు ♦ సాధ్యమగునె
మిత్రనందనుఁడాత్మ ♦ మిత్రుఁడే కాకున్న
దండుతో లంకకుఁ ♦ దరలఁగలవె
ఆ విభీషణుఁ డప్పు ♦ డాప్తుఁడే కాకున్న
దశకంధరుని జంపఁ ♦ దరమె నీకు

తే॥ గీ॥ ధరణికోఁజాలు మందివై ♦ దనరెఁగాన
వీరుఁడన నేనయని కీర్తి ♦ వీగితపుడు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 42

సీ॥ అండజంబునకైనఁ ♦ జండవిక్రమముండుఁ
గమఠంబునకు లేదొ ♦ గర్వమకట
అడవిపందికిఁగూడ ♦ గడుకావరంబుండు
నరమృగంబునకైనఁ ♦ గరుణకలదు
పొట్టిమానిసికి నిం ♦ పుగ గారవంబబ్బు
బడుగుబాపనికైన ♦ బలముకద్దు
అడవినుండినవాని ♦ కైన యశముగల్గు
ముసలియైనను రోష ♦ మునఁ బెనంగు

తే॥ గీ॥ తస్కరునకైనఁ బూరుష ♦ ధర్మముండు
నీకు లేదెద్ది కలికివై ♦ నిల్వుమింక
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 43

సీ॥ కనుఁగొననటులుండి ♦ యనుఁగుఁ జెల్లెలబిడ్డ
ననిఁ జావఁజేసిన ♦ ఘనుఁడవీవు
పాంచాలి మనమునం ♦ బదిలముగానున్న
గుట్టుఁ జెప్పించిన ♦ దిట్టవీవు
అనయము నిన్నుఁగొల్చు ♦ ననిమిష మునిచంద్రుఁ
బడఁతిఁగాఁ జేసిన ♦ ప్రభుఁడవీవు
కాంతాలలామవై ♦ కరకంఠు మోహాబ్ధిఁ
బాఱఁద్రోసిన చమ ♦ త్కారివీవు
తే॥ గీ॥ గాన నిను నమ్మువార లెం ♦ దైనఁగలరె
జలధివలయిత వసుమతీ ♦ చక్రమందు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 44

సీ॥ కరములుఁ జోడించి ♦ శరణన్నవారిపై
దయఁజూపినందుకు ♦ ధనముఁగొనుట
నినుఁగాంచవచ్చిన ♦ మనుజులవాకిలోఁ
జెప్పుదెబ్బలుఁగొట్ట ♦ సిద్ధమగుట
కరుణఁజూడుమటన్న ♦ విరళరాధులఁబట్టి
శిరములుఁగొఱిగించి ♦ ముఱియుచుంట
మగఁడు గాంచుచునుండ ♦ మగువ మంగళసూత్ర
మునుసైత మదలించి ♦ గొని కనుపుట
తే॥ గీ॥ నీకు తగిపోదె నీరేడు ♦ లోకములకు
రాజువైనందు కిట్టి బై ♦ రాగివనుట

మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 45

సీ॥ ఆకాశ రాజక ♦ న్యా సఖీజనముతో
భావము వెలిపుచ్చి ♦ పల్కనాడు
భద్రగుణోజ్వలం ♦ బద్మావతిం గూర్పు
మని వకుళకుఁ జెప్పి ♦ పనుచునాఁడు
శ్రీ వియద్రాజపు ♦ రీశ్వరీనిలయంబు
సోదెకత్తియవౌచుఁ ♦ జొచ్చునాఁడు
"పద్మావతీ! పద్మ! ♦ పద్మ! పద్మా!" యంచు
మాటికిఁ బలవించి ♦ మసలునాఁడు

తే॥ గీ॥ కనివినియునైనఁ జెనిన్నొక ♦ జననియపుడె
నీటడంచదె మాసత్య ♦ బోటిదైన
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 46

సీ॥ నీహృదయంబుపై ♦ నివసించకేయున్న
జడదారిచేఁ దన్నుఁ ♦ బడయఁగలదె?
పతిగ నిన్నదలోన ♦ భావించకేయున్నఁ
జెంచెత చేతి ♦ కాసించఁగలదె?
నిను మనోవల్లభుం ♦ డని నమ్మకేయున్న
నాసురీకృత బాధ ♦ లందఁగలదె?
ప్రాణేశుఁడని నిన్నుఁ ♦ దానెంచకేయున్న
సవతులకావ్వేళఁ ♦ జంకగలదె?

తే॥ గీ॥ గుట్టెఱుఁగని కపులచే ♦ పట్టినన్ను
నేమిసుఖపడెనఁట గోప ♦ మేమొ నీకు?
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 47

సీ॥ ప్లవగమొకఁటి కతఁ ♦ భాగమంటి ఱికించి
సాగరంబులముంచ ♦ సగము చచ్చె
నవకీటకమటంచు ♦ నివురు సితద్వీప
సారసాక్షులచేతఁ ♦ జావుఁదప్పి
స్త్రీలోలుఁడగు నొక్క ♦ డేని కారాగృహ
సంవాసియై దేవా ♦ సౌఖ్యమెడలి
నతసురపతియైన ♦ నందికేశ్వరు తీవ్ర
శాపాగ్నికీలల ♦ నేపుఁదూలి

తే॥ గీ॥ అవని జీవచ్ఛవంబా ద ♦ శాస్యుఁ దున్మ
తహహా నీవెంత శూరుఁడ ♦ వైతివయ్య
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 48

సీ॥ జీవితసంశయ ♦ స్థితినున్న తండ్రిని
వీడి కానలఁ దిరు ♦ గాడునాఁడు
అనుజుని క్షుత్తృష్ణ ♦ లరయక వెన్వెంట
దేశాంతరంబులం ♦ ద్రిప్పునాఁడు
నిండుచూలాలైన ♦ నీ నీరజాక్షిని
వంచించి వనికిఁ ♦ బంపించునాఁడు

ఐహికేచ్ఛాశూన్యుఁ ♦ డౌ మునివరుఁ డంత
  శరచాపధరుఁడవై ♦ తరలునాఁడు
తే. గీ. హెచ్చుమేలని యెవరు ని ♦ న్మెచ్చుకొనిరొ
తెలియదామాకు గుణినంచుఁ ♦ దెలుపరాకు
మధుసుదనిరాస కోటిసు ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 49

సీ. నళుకఁ జూచెదవా ని ♦ విరసించి మాయచే
  నేఁగి బ్రదికియున్న ♦ నేమిఫలము
బలశాలియగు తృణా ♦ వర్తునితోఁ బోరి
  సేమంబుగా నున్న ♦ నేమిఫలము
కాళియోరగు విష ♦ జ్వాలలు సైరించి
  భూమిపై మనినందు ♦ కేమిఫలము
గాంగేయుని శితాశు ♦ గాగ్ని భస్మముగాక
  యిలనిల్చినందుల ♦ కేమిఫలము
తే. గీ. ఒరుని చేతికి నాసించి ♦ యుంటి విపుడు
హ్రీయు శ్రీయును గల్గి య ♦ మేయశౌర్య
మధుమదనిరాస కోటిసు ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 50

సీ. ఆలుఁ దిట్టిన త్రొక్కి ♦ యాభీరులకుఁ జిక్కి
  ద్విజవర్యుపై నెక్కి ♦ విసము మెక్కి
దాయాదులను ద్రుంచి ♦ తరుణుల వలపించి
  శూద్రునింట భుజించి ♦ సురహరించి

పుణ్యజనులఁ దిట్టి ♦ పాలతుకఁ బోఁగొట్టి
వసులతోఁ దుత జెట్టి ♦ పట్టుపట్టి
బహుళభర్తృకల మెచ్చి ♦ పరసాహాదముఁ దెచ్చి
కోఁతికిఁ జనవిచ్చి ♦ గుణము పుచ్చి
తే॥ గీ॥ తిరుగుచుండెకి నీ వెంత ♦ తీర్పరివొకొ
దొరకితివి మాకు నేటికి ♦ దొడ్డదొరవు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 52

సీ॥ తనవారిపిల్లలం ♦ దఱిమి చంపుచునుంట
భీతిచేబడఁ బై ♦ బెట్టుకొనుట
సస్యనాశముఁ జేయ ♦ సమయమారయుచుంట
యఱచుచుఁ గానలం ♦ దిరుగుచుంట
కల్మికల్గియు నొడ్ల ♦ కడ బిచ్చమెత్తుట
పరధర్మము నుబూని ♦ పాటుఁబడుట
చిరజీవిపై నస్త్ర ♦ మొఱగించి చూచుటల్
గలుద్రావి యేటిపైఁ ♦ దిరుగబడుట
తే॥ గీ॥ వానిఁదప్పుట యెప్పుడో ♦ వాజి నెక్కు-
దనుచుమురియుట నీ నైజ ♦ గుణములౌర!
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 53

సీ॥ సమగుణులై యున్న ♦ సహజులందొకనిఁ
బరిపంథియని ఛిద్ర ♦ మరయుచుంట

జనకుని గసునీచుఁ ♦ డని యేవగించి త
త్తనయుని బ్రీతిమై ♦ గనుచునుంట
హితవరియని దార ♦ నతిరాగమునఁ జూచి
పతిసపత్నిగాఁ ♦ బలుకుచుంట
దుహితగేహంబున ♦ సుహితతఁబడియుండి
యల్లుపైఁ గొఱగొఱ ♦ లాడుచుంట

తే॥ గీ॥ నీకు సహజంబులై ♦ కీర్తింపుచుండె
నార నినుఁబోలనట్టి గు ♦ ణాఢ్యుఁ డెవఁడు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 53

సీ॥ ఉన్నవి లేనివిఁ ♦ బన్ని నిన్ననరాని
మాట లన్నందుకై ♦ చేటుఁ దేకు
తెలియవే మన్మన ♦ స్థితిగతు లరయఁ జో
విశ్వైకసాక్షివై ♦ వెలయు నీకు
కష్టమొందెడు వేళఁ ♦ గనులఁ గాంచ కిటుల
దిక్కెవ్వరని చేసి ♦ తివి వరాకు
నినుఁ దండ్రివని నమ్మి ♦ చనవుకొనియుంటిఁ
గాని దైవత మెందు ♦ గలదె మాకు

తే॥ గీ॥ దుష్టుఁడనియల్గి నన్నని ♦ తొలఁగి పోకు
రమ్మ నీకెట్లు తప్పును ♦ మమ్ము సాఁకు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 54

సీ॥ ఎప్పటికప్పుడే ♦ యెదురాడ నేరక
భార్యమాటలనల్లఁ ♦ బ్రస్తుతించి
మాయామృగంబైన ♦ మారీచు వెన్నంటి
బహుదూర మిటునటుఁ ♦ బఱుగులెత్తి
జాయజాడ నెఱుఁగ ♦ శక్తిచాలక చింత
నలయుచు వనములం ♦ గలయఁదిరిగి
పరిపూర్ణ మానుష ♦ భావబద్ధుఁడవైన
నీవు జటాయువు ♦ నేవిధమునఁ
తే॥ గీ॥ గరుణఁజేర్చితొ "గచ్ఛలో ♦ కాననుత్త
మా"నని వికుంఠపురిని వి ♦ మానమిచ్చి
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 55

సీ॥ ఇందీవరముసొంపు ♦ నింద్రనీలముపెంపుఁ
గలహించు తిరుమేని ♦ కాంతితోడ
చంద్రబింబముతీరు ♦ శరదంబుజముసౌరు
మోసపుచ్చెడు నగు ♦ మోముతోడ
శంపాలతలకీవిఁ ♦ జంపకంబుల తావి
వారించు పసిఁడి దు ♦ వ్వలువతోడ
పద్మినీపతిశోభ ♦ బడబానలముచేతఁ
బ్రహసించు కౌస్తుభ ♦ ప్రభలతోడ
తే॥ గీ॥ దివ్య రత్న విభూషణ ♦ దీప్తితోడ
నున్ననీమూర్తిఁ గనఁగోరి ♦ యున్నవాఁడ

మధుసూదనదాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 56

సీ॥ ఆర్తుఁడు జిజ్ఞాసు ♦ వర్థార్థిజ్ఞానియు
నను భజించుచునుందు ♦ రనుదినంబు
మంత్ర దైవత సాధ ♦ నాంతరంబులు లేక
నేవారలంత్రోతు ♦ నిఖిలకృత్య
ములుమాని యనియంటి ♦ మున్ను నేనార్తుఁడ
నవనీతచోర జ ♦ జ్ఞానపూజ్య
మైనఁగానిమ్ము నే ♦ ననరాదుగాని నా
కర్థాభిలాష శూ ♦ న్యంబెజ్ఞాని
తే॥ గీ॥ యెఱుఁదటంటవి యజ్ఞాని ♦ నైన నన్ను
గావకెటులవ్వు తప్పనే ♦ దైవమెవ్వు
మధుసూదనదాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 57

సీ॥ ఇరువంకలకలంక ♦ హరిణాంక వదనాంక
జముఖులౌ సతులతో ♦ సందడిల్ల
వరపీఠవరహార ♦ హార ధీర కరసీర
జముల దివ్యాస్త్రరా ♦ జములు వెలుఁగ
హరినీలమణిజాల ♦ తరుణాలఘుతమాల
ములఁబోలి తనుకాంతి ♦ ముద్దులొలుక
ఘనపాతహననాథ ♦ ఘనతావవినివాస
నము లౌవదద్యుతుల్ ♦ ప్రమదమొసఁగ

తే॥ గీ॥ హార కేయూర కటక కో ♦ టీర హీర
రుచుల వెలుఁగొందు రమ్యమౌ ♦ భుజలువాడ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 58

సీ॥ అతఁడెపో వితత వే ♦ దార్థాళి విజ్ఞాత
యెవనిపై మీాశీత ♦ లేక్షణములో
అతఁడెపో కామము ♦ ఖ్యారి షట్క విజేత
యెవనిపై మీాశీత ♦ లేక్షణములో
అతఁడెపో బ్రహ్మత ♦ త్త్వామృత పక్షేత
యెవనిపై మీాశీత ♦ లేక్షణములో
అతఁడెపో సకల రా ♦ గాభ్యాసకవిజేత
యెవనిపై మీాశీత ♦ లేక్షణములో

తే॥ గీ॥ అతఁడె మతిమంతుఁ డతిపూతుఁ ♦ డాత్మవిదుఁడు
వందనీయుఁడు నిర్జర ♦ బృందమునకు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 59

సీ॥ బొజ్జయందాకలి ♦ పుట్టి బాధించెనా ?
యదుకిశోర ! యటంచు ♦ వాయశోద
కలిత ముక్తాజాల ♦ కమనీయ డోలికాం
తరశాయివౌ నిన్నుఁ ♦ దక్షణంబె
కరపద్మములఁ దీసి ♦ యురమున హత్తించి
కన్నీరుఁదుడుచుచుఁ ♦ గన్నతండ్రి

యలసి తేయేడ్వకు ♦ మని స్తన్యమిడి చుంచు
విబిరిమ్మద్దిడె నెన్ని ♦ భవములందుఁ

తే॥ గీ॥ జేసియుండిన పుణ్యమో ♦ చెప్పనగున
ధాతకైనను బ్రహ్మాధి ♦ నేతకైన
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 60

సీ॥ అక్షపాదుని దార ♦ యందొక యిసుమంత
ప్రకటితంబయ్యె మీ ♦ పావనత్వ
మతిబల శివచాప ♦ మందొక యిసుమంత
తోఁచె నేలినవారి ♦ దోర్బలంబు
అభిమంత్రిత తృణాగ్ర ♦ మందొక యిసుమంత
మెసలారె యుష్మద ♦ ధీశ్వరత్వ
మాశబరాంగన ♦ యందొక యిసుమంత
నెరిమీరె దేవర ♦ సామరస్య

తే॥ గీ॥ మదియఁ బతిఁజేర నిది భగ్న ♦ మైన నడియు
సురల భయపెట్ట నిడియును ♦ బరమఁ జెంద
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 61

సీ॥ గతజన్మశతసంచి ♦ తఘనమహాపాప
కుంజరోత్కటసింహ ♦ ఘోషణములు
అవిరతధర్మేత ♦ రాధ్వప్రవర్తన
ప్రకటపుణ్యపటల ♦ శోషణములు

పటుతరరోష సం ♦ ఘటిత సముద్వేగ
వివశమృత్యుస్వాంత ♦ భీషణములు
బహుజన్మసుకృత సం ♦ పాదితయోగవి
ద్యోతిత హృదయైక ♦ తోషణములు
తే॥ గీ॥ ఈషణత్యక్తముక్తిగ ♦ వేషణములు
భవదనావిల గుణగణ ♦ భావనములు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 62

సీ॥ సంసృతిక్లేశతు ♦ షారఘానుప్రభా
సంతతికాదె మీ ♦ చరణసేవ
తాపత్రయ కఠోర ♦ దవవహ్నికీలికా
జలధారకాదె మీ ♦ చరణసేవ
సకలపాపవితాన ♦ జలరాశిబాడబ
జ్వాలనంబుకాదె మీ ♦ చరణసేవ
అవిరతాపద్వారి ♦ దానీకవాతూల
సంహతికాదె మీ ♦ చరణసేవ.
తే॥ గీ॥ కాదె మోక్షాభిధనిధి ప్ర ♦ కాశకరణ
పరమసిద్ధాంజనమ్ము మీ ♦ చరణసేవ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 63

సీ॥ వందారులకునెల్ల ♦ మందారమౌఁగాదె
బృందారకేశ నీ ♦ యందు భక్తి

పొంగారు మంగోంగు ♦ బంగారుగాదె శ్రీ
శృంగారధర ♦ భవత్సంగసక్తి
యమునాసహజకోప ♦ శమనౌషధముగాదె
సుమనోజ్ఞశ్వత్వాద ♦ కమలభక్తి
అరిగర్వశర్వత ♦ స్వరుగుడుహారిగాదె
సర్వేశ నీకథా ♦ శ్రవణరక్తి

తే॥ గీ॥ భవసురోదర నిజమైన ♦ భద్రయుక్తి
గాదె నీదివ్యవిభవ ప్ర ♦ కాశశక్తి
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 64

సీ॥ అపరాధమొనరించి ♦ కృపఁజూడుమనివేడ
నీడోద్భవాధము ♦ నీవెడినావె
అరివని నినుఁదాఁకి ♦ శరణార్థినన్న శ
క్రునిగావ కలనిపైఁ ♦ గినిసినావె
కార్పణ్యమునఁబోరె ♦ కమలాక్ష కావుమం
చనిన భల్లుకనాథుఁ ♦ దునిమినావె
ఉరమునఁదన్ని శ్రీ ♦ వరపాహిమాంపాహి
యను భృగుమౌనిపై ♦ నలిగినావె

తే॥ గీ॥ ఎంతదాక్షిణ్యమో ♦ భువనాంతరంగ
నేను నీవాఁడనన్న నీ ♦ మానసమున
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 65

సీ॥ అతిదరిద్రుండైన ♦ నవనిధీశ్వరుడుగాడె
భవదంఘ్రిరాజీవ ♦ భక్తిచేత
పుట్టుకల్లరియైన ♦ బుద్ధిమంతుడుగాడె
భవదంఘ్రిరాజీవ ♦ భక్తిచేత
విగతసుకృతియైన ♦ విజ్ఞానఖనిగాడె
భవదంఘ్రిరాజీవ ♦ భక్తిచేత
బాలిశుండైన వి ♦ ద్వద్వరిష్ఠుడుగాడె
భవదంఘ్రిరాజీవ ♦ భక్తిచేత

తే॥ గీ॥ మూగయైనను గవిగాడె ♦ మునులు మెచ్చ
భవ్యభవదంఘ్రి రాజీవ ♦ భక్తిచేత
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 66

సీ॥ నీచరణంబులే ♦ నిఖిలలోకాధీశ
శర్వహృత్పంకేజ ♦ షట్పదములు
నీయంఘ్రులే విశ్వ ♦ నిలయాంతరవిలోల
శ్రుతిసుందరీ శిర ♦ శ్శోభితములు
నీదివ్యపదములే ♦ యాదశాస్త్రవిహార
పాలేటికొమరిత ♦ పట్టుగొమ్మలు
నీయుద్గదమ్ములే ♦ నిత్యసత్యవిలాస
భూరిమోక్షపట్టపు ♦ భూషణములు

తే॥ గీ॥ తావకీనపదంబులే ♦ తామరసభ
వాది నిర్జరభవభయ ♦ భేదకములు

మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 67

సీ॥ అఖిలాండకోటి బ్ర ♦ హ్మాండభాండోదర
స్థిరచరాచరపంక్తి ♦ జీవనములు
కృతపూర్వభవకోటి ♦ వితతదుష్కృతలతా
పీవరమూలైక ♦ లావనములు
సకలయోగివితాన ♦ సహజగంభీర సం
పత్కళా లలితహృ ♦ త్పావనములు
విరతదారిద్ర్య దు ♦ స్తరశోకనిర్మగ్న
పద్మాకటాక్ష సం ♦ భావనములు
తే॥ గీ॥ దివిజపతి ముఖ్యసురవర ♦ దేవనములు
దేవ మీ దివ్యపాదసం ♦ సేవనములు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 68

సీ॥ చిత్రములేకావు ♦ శ్రీవరలోకవి
చిత్రముల్గద నీచ ♦ రిత్రములహా
శ్రీపములేకావు ♦ శ్రితజనావనజ్ఞాన
దీపముల్గద త్వదా ♦ లాపములహా
అవనములేకావు ♦ భువనపాలభవమేఘ
పవనముల్గద భవ ♦ న్నవనములహా
శరణములేకావు ♦ కరుణామయాంబుధి
శరణముల్గద భవ ♦ చ్చరణములహా

తే॥ గీ॥ మదనమథనము లేకావు ♦ మహితవృత్త
సుధనము గ్లద భవదీయ ♦ కథనములవా
మధుమదనిరాస కోటిరు ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 69

సీ॥ ఆత్మజప్రేమచే ♦ నలరి నిన్నించిన
వకుళమాలికకన్న ♦ సుకృతమెంతొ
ప్రత్యక్షముగ నోగి ♦ రము నీకొసంగిన
శ్రీనివాసాధ్వరి ♦ శీలమెంతొ
నీతోఁ బగడసాల ♦ నిరత మాడుచునున్న
హాత్తిరాంభక్తి సం ♦ పత్తియెంతొ
నీ కాత్మజ నొసంగి ♦ నిత్య కింకరుఁడైన
వియదవనీశు స ♦ ద్విభవమెంతొ

తే॥ గీ॥ దివ్యనిలయాది నిర్మాణ ♦ దీక్షనున్న
తొండమాన్నృపవర్యు సం ♦ తోషమెంతొ
మధుమదనిరాస కోటీరు ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 70

సీ॥ ప్రాభాతనీరజ ♦ ప్రభఁదలఁకించు న
మ్మోగమునం దనుకంప ♦ మొలకలెత్త
అశ్వజవవాయు ఖురో ♦ ద్ధతరజఃపటలసం
కలితమై బహుళమా ♦ దలఁజలింప
విమతధాత్రీనాథ ♦ సమితి హృత్పంకేజ
ముల హాసచంద్రిక ♦ ల్మోగుడఁజేయ

నిటలతటంబుపై ♦ నెలకొన్న శ్రమవారి
కణములం దిలకంబు ♦ కరఁగి జాఱ
తే॥ గీ॥ నరుని యరదంబు నొగనుండి ♦ మురువుతోడ
ధర్మపథమున్మనోము నీ ♦ తత్వమెంతు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 71

సీ॥ మహితగోషంబుచే ♦ మామకు వశనివై
పురకాంతలకుఁ బంచ ♦ శరుఁడవగుచు
మనుజనాథులకెల్ల ♦ మండలేశ్వరుఁడవై
సురలకు విడరాని ♦ చుట్టమగుచు
కపటాత్మకులపాలఁ ♦ గాలపాశంబవై
వెఱ్ఱిగొల్లని కొక్క ♦ కుఱ్ఱవగుచు
పసులకాపరులకుఁ ♦ బరమహితుండవై
కమలజభవసృష్టి ♦ కర్తవగుచు
తే॥ గీ॥ జారచోరులలో సర ♦ దారువయ్యు
నిగమశిరములపై నెక్కి ♦ నిలిచితికద
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 72

సీ॥ నీభయంబునఁగాదె ♦ నిచ్చలు పవనుండు
వివిధగతులనొంది ♦ వీచుచుండె
నీభయంబునఁగాదె ♦ నీరేజబాంధవుం
డుదయించుచుండెఁ గా ♦ లోచితముగ

నీభయంబునఁగాదె ♦ సరగ నింద్రుఁడు నగ్ని
మెలఁగుచుండిరి తమ ♦ మెలపులందు
నీభయంబునఁగాదె ♦ నిల్వఁదీరక మృత్యు
వఖిలజీవులవెంట ♦ నరుగుచుండె
తే॥ గీ॥ ఎంతవాఁడవో నీవు వా ♦ రింతవడఁగ
నేలొకో మాకు నెఱుఁగంగ ♦ నెంతదవ్వ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 73

సీ॥ వేణుగానసుధాబ్ధి ♦ వీచీసముద్వేగ
మీలితనేత్రాబ్జ ♦ లీలతోడ
జితనవ్యదర్పణ ♦ ద్యుతి కపోలయుగంబు
పైఁ జలత్కుండల ♦ ప్రభలతోడ
శరదిందుబింబ సుం ♦ దరమైనమోముపై
నటదసితాలక ♦ పటలితోడ
ప్రావృట్పయోద గ ♦ ర్భస్ఫురచ్ఛంపాల
తా సువర్ణాంబర ♦ ద్వయముతోడ
తే॥ గీ॥ దివ్య మందారమాలికా ♦ దీప్తితోడ
నెదుట సాక్షాత్కరించి వ ♦ న్నేలుమిపుడు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 74

సీ॥ పతిసేవ విడనాడి ♦ యతనుదాడికినోడి
సుదతులు నినుఁగూడి ♦ చుట్టుకొల్వ

గజవత్సములఁ బాసి ♦ సమరు వేయఁగ రోసి
గోపులఁ గనుఁ డాసి ♦ గుములు గూడ
వాలంబులను దాఁచి ♦ లీల నీదిశఁ జూచి
సర్పముల్దలల బూఁచి ♦ సంతసిల్ల
గఁగ శోషణముఁ దీరి ♦ పరభృతంబులఁ జేరి
విటపముల్దమ వారి ♦ వెక్కిరింప
తే॥ గీ॥ మురళి మ్రోయించునపుడు ♦ నిన్నరసిచూచి
సతులొనర్చినవారి సు ♦ కృతమదెంతొ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 75

సీ॥ వాత్సల్య మభయదా ♦ నాత్మసఖ్య మూర్తిసం
హారణంబు నౌదార్య ♦ మఘవిశోష
ణంబున పరిగణి ♦ తంబైన శ్రేయఃప
దప్రాపణంబును ♦ సుప్రసిద్ధి
నొంది నీయందుంట ♦ నుత్తమగుణ సర్వ
భువనసేవ్యుఁడవొక్కఁ ♦ డవయటంచుఁ
ప్రహ్లాద దశకంధ ♦ రభ్రాత లిభరాజ
ద్రౌపది గౌతము ♦ ధర్మపత్ని
తే॥ గీ॥ ధ్రువుఁడు వరుసగ నీ యాఙ్ఞ ♦ నను గడంగి
సాక్ష్యమిచ్చుచునుండి రై ♦ శ్వర్య మునఁగ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 76

సీ॥ ఈశ్వరుఁడా విష్ణు ♦ వెల్లదేశములందు
నిత్యస్థితుండౌట ♦ సత్యమేని
ఈ యుక్కుకంబమం ♦ దిపుడుచూపు దురాత్మ!
యని హిరణ్యకుఁడాత్మ ♦ తనయుతోడ
గద్దించివల్క న ♦ క్కంబమునందుండి
వెలువడి నఖముఖం ♦ బులఁ దదీయ
వక్షమ్ముఁజీల్చి ని ♦ ర్వక్ర విక్రముఁడవై
భక్తవాత్సల్యంబు ♦ బయలుపఱచి
తే॥ గీ॥ నట్టి జగదార్తిభార సం ♦ హారణశీల
మున విరాజిల్లు నీవె మా ♦ మూలధనము
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 77

సీ॥ అనఘాత్ముఁ డీవిభీ ♦ షణుఁడు రాక్షసభయం
బున శరణార్థియై ♦ వనధిదాటి
వచ్చి నిలిచియుండె ♦ వానరాధిప తోడి
తెమ్మునాతఁడకభ ♦ యమ్మొసంగి
వాఁడ నీతనిగాదు ♦ వేడినచో దశ
కంధరుఁడైనను ♦ గాతునిదియె
నాప్రతిజ్ఞయటంచు ♦ నళినాప్తసుతునితోఁ
బల్కి విభీషణు ♦ భయముఁదీర్చి
తే॥ గీ॥ సోదరప్రేమ నెఱపిన ♦ నీ దయామృ
తమ్ము మమ్మేలుఁగాక సం ♦ తతము శౌరి

మధుసూదనవిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 78

సీ॥ మాతంగయూథాధి ♦ నేత గ్రాహగ్రస్త
చరణుఁడై వేయిఁవ ♦ త్సరములఖిల
లోకాధినాథుఁ డ ♦ ప్రాకృత దివ్యస
న్మంగళాంగుఁడు విశ్వ ♦ మయుఁ డనంతుఁ
డా మహామహుని నే ♦ శరణింతు నాపదు
ద్ధరణాదరమెయంచుఁ ♦ గరము సాధి
యాక్రందనము సేయ ♦ సబ్జభవాదులు
విశ్వమయత లేమి ♦ వినియు నూర

తే॥ కున్న నక్రము దున్మి యా ♦ పన్నమైన
గజము నేలినస్వామి మా ♦ కు జయమిమ్మ
మధుసూదనవిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 79

సీ॥ కతులెవ్వరిటు దైవ ♦ గతిఁదప్పి నిలిచిరి
గురుభీష్మకృపులైనఁ ♦ గూడదనరు
ఉచ్ఛృంఖలత్వంబు ♦ నొంది రారాజప్డు
మానభంగము సేయఁ ♦ బూనియుండ
కటకటా యాకష్ట ♦ మెటుసైతునో శౌరి
శంఖచక్రగదాసి ♦ శార్ఙ్గహస్త
పాండునందన బహిః ♦ ప్రాణదయామయ
దేవమామవయను ♦ దీనఁగృష్ణ

తే॥ గీ॥ సత్యయాంబరవృతఁ జేసి ♦ యపుడె ప్రోచి
నట్టి నిన్నెంతు సంతసం ♦ గాంతరమున
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 80

సీ॥ ఎవని శ్రీపాదాబ్జ ♦ భవదివ్యతోయముల్
తతజగత్పాప వి ♦ ధ్వంసకములొ
ఎవని నామామృతం ♦ బఖిలసంసార
సంతాపదావాగ్ని ♦ శాంతికరము
ఎవని పాదపరాగ ♦ మవని గౌతమమహా
ముని సతీశాపవి ♦ ముక్తిదంబొ
ఎవని చారిత్రము ♦ ల్పవిమలమానస
పూరుషశ్రోత్ర వి ♦ భూషణములొ
తే॥ గీ॥ అట్టిదేవాధిదేవుఁడ ♦ వైన నీవు
గాక మాకింక నెవరైనఁ ♦ గలరె దిక్కు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 81

సీ॥ సవతితల్లి కొమరు ♦ సఖిపై నిడికొన్న
తండ్రిఁగాంచి ధ్రువుఁడు ♦ తానుగూడ
తత్సమానపదవి ♦ నుత్సహించుచు వచ్చి
ధాత్రీతలస్థిర ♦ దైన్యమొంది
వనభూమి కేగి చ ♦ య్యన దేవమునినాథు
నుపదేశంబుచే ♦ స్వామి నిన్ను

మానసంబుననిల్పి ♦ మహితతపోవ్రతా
చరణుఁడై మెప్పింపఁ ♦ గరుణ నతని
తే॥ గీ॥ కభిమతంబులఁ గృపసేయు ♦ నపు డొసఁగవె
శాశ్వతపదంబుఁ గాదనఁ ♦ జాలె నెవఁడు
మధుసుదనవిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 82

సీ॥ స్వస్వాధికార ని ♦ ర్వహణ ధూర్వహులౌచు
విధిలేక శక్రాది ♦ విబుధులెల్ల
త్రిదివమునందుండి ♦ హృదయాంబుజాతంబు
లుత్కటభక్తిచే ♦ నుల్లసిల్ల
త్వద్గోపురాగ్ర సం ♦ దర్శనజనిత హ
ర్షాంబుపూరితనేత్రు ♦ లౌచు నొల్ల
కాత్మీయదేవత్వ ♦ మహరహంబును దావ
కారాధనామృతధారఁ ♦ గొల్ల
తే॥ గీ॥ గానఁగ మానవులై పుట్టఁ ♦ గోరుదురట
నీవిలాసాచలంబుపై ♦ ధీవిలాస
మధుమదనవిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 83

సీ॥ అవనివాసిష్ఠకృ ♦ ష్ణార్యుండనెడి గర్భ
వైష్ణవోత్తముబ్రోల ♦ వచ్చినిల్చి
పంచవార్షికవయః ♦ పరిమాణ బాలుండ
వై విపంచీనినా ♦ దామృతాబ్ధిఁ

దేలి కాల్గజ్జెలం ♦ దియలు ఘల్లుఘల్లని
మ్రోయ మైమఱపుతో ♦ ముద్దుగొల్ప
భరతశాస్త్రవిశేష ♦ పద్ధతిఁ గిటతక
తధికిణతోమని ♦ తాండవంబు

తే॥ గీ॥ సల్పినావట సింహాద్రి ♦ సదనమందు
సతతమాధన్యమీఁది వి ♦ శ్వాసమెంతో
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 84

సీ॥ వేదశాస్త్రపురాణ ♦ వివిధస్మృతీతిహా
సములందు మిగుల వి ♦ శ్వాసమూని
సవనంబులఁ బశువి ♦ శసనము ల్సేసితి
నిందిరాపతి ప్రీతిఁ ♦ జెందుననుచు
నిది యథార్థంబైన ♦ మదిలేదు సంశయం
బటుగానిచో మహా ♦ చటుల ఘోర
పాపాగ్నికీలల ♦ పాలుగాకుందు నే
యనివాజపేయది ♦ వ్యాధ్వరమున
శ్రీగర్భవైష్ణవ ♦ శేఖరుండౌ నర
సింహార్యుఁడెడనెడఁ ♦ జిత్తమందు
బహువిచారంబూని ♦ పలుతెఱంగులనుండఁ
దత్సంశయాపనో ♦ దంబుసేయ
నంతరంబునవెంచి ♦ సంతసంబునఁగిలి
కిలాంతరంబునం ♦ దోలినిల్చి

వపభుజించుచు రమా ♦ వనితాలలామతో
భక్తవాల్లభ్యంబు ♦ బయలుపఱచి
తే॥ గీ॥ సేవసాయించినట్టి మీ ♦ చిత్తవృత్తి
యెంతకరుణార్ద్రమైనదో ♦ యెవనికెఱుక
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 85

సీ॥ ఉత్కటప్రేమచే ♦ నుభయవిభూత్యధీ
శ్వరునొనర్చితి వాక్క ♦ సమయమందు
భాష్యము రచియించి ♦ పరవాదుల జయించు
చుమియుంటి వీ వాక ♦ సమయమందు
మారు నమ్మికమైన ♦ మంత్రివంచని మైత్రి
సల్పితి వేఝాక్క ♦ సమయమందు
అస్మజ్జయధ్వజం ♦ బగుమని శ్రీసూక్తి
సాయించినావాక్క ♦ సమయమందు
తే॥ గీ॥ సకలవిధములనిట్లు మీ ♦ సమయమెనయ
నుడయవరులెంత ధన్యులో ♦ నుదువఁదరమె
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 86

సీ॥ పరరాజకన్యకా ♦ పల్యంకతలముపై
నిను బేదపెన్నిధిఁ ♦ గనినరీతిఁ
గని రమ్మ మాతండ్రి! ♦ యనిపిల్వ పంచవా
ర్షికవయఃపూర్ణ బా ♦ లకుఁడవౌచు

గజ్జెలకడియము ♦ లు ఘల్లుఘల్లనుచు మ్రోయ
కౌస్తుభదీప్తు లా ♦ కసము నిండఁ
కనకచేలద్యుతు ♦ ల్కనులకు భ్రమగొల్ప
నుదుటకస్తురిబొట్టు ♦ ముదమెలర్ప
చంగున దక్షిణో ♦ త్సంగపీఠివసింప
గారవంబున నిన్నుఁ ♦ గౌఁగిలించి
శిరమువూర్కొని ముద్దు ♦ సేయుచుఁ జుబుకంబుఁ
బుణికి చెక్కిలిదువ్వ ♦ ఘనముదశ్రు
కణపూరితాక్షుఁడై ♦ కన్నతండ్రీ యదు
గిరిచిన్నఁబోయె నీ ♦ విరహమునను
నమ్మరామప్రియా ♦ నమ్మ నాకల్కు నీ
పిన్నతనమ్మ చేఁ ♦ బేరుసెడదె
యదుగిరీశ్వరినిచ్చి ♦ ముదమొప్పఁ బాణిగ్ర
హణమొనర్చెదఁ బెద్ద ♦ తనము నేర్చి
రమ్మ సంపత్కుమా ♦ రయటంచు నినుజేరి
బుజ్జగించుచు మేనఁ ♦ బులకలెగయ
నానందసాగర ♦ మందు నోలాడి నీ
యాజ్ఞనాదలఁదాల్చి ♦ యాదవాద్రి
మాళిఁజేరిచి భవ ♦ న్మహిమముఁ బల్మాఱు
సకలదిక్కులలోనఁ ♦ జాటిచెప్పి

తే॥ గీ॥ నట్టి యతిపతి సౌభాగ్య ♦ మిట్టిదనుచుఁ
చెప్ప నెవరైన నిల సాహ ♦ సించఁగలరె

మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 87

సీ॥ సత్యవ్రతుని హస్త ♦ జలములం దుదయించి
తృణమున కొకకీలఁ ♦ దనువుఁ బెంచి
రాజీవగర్భు ని ♦ ర్భరనుతు లాలించి
లోకావనమొనర్ప ♦ లోఁదలంచి
అతిపృథుమకరాల ♦ యమునం బ్రవేశించి
శాత్రవుల్ధృతిఁ దూల ♦ సంచరించి
అందు దాఁగిన సోమ ♦ కాసురు వధియించి
యామ్నాయములనెల్ల ♦ నాహరించి

తే॥ గీ॥ బుధులు గొనియాడఁ గౌతుకం ♦ బునవిరించి
కప్పుడందిచె నీవు మ ♦ త్స్యతవహించి
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 88

సీ॥ ఆజన్మవైరంబు ♦ లడుగంట విడఁగొట్టి
బర్హిర్ముఖాసురు ♦ ల్పొట్టుఁబట్టి
మందరంబును బాల ♦ సందరంబునఁ బెట్టి
వాసుకిం దన్ని తం ♦ బమునఁ గట్టి
చెఱియొకవైపునం ♦ జేరి చేతులఁ జుట్టి
మునుమిడి మధియింప ♦ మునుగునట్టి
గిరిఁ గాంచి వరుస సం ♦ దటు నంజలులఁ బట్టి
మొఱలిడ నిను మనం ♦ బులనుముట్టి

తే॥ గీ॥ పరమకృపచేతఁ గూర్మరూ ♦ పమునఁ బుట్టి
తాలిచితి వద్రిఁగలఁడె ని ♦ న్నోపలు పెట్ట
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 89

సీ॥ నీలాబ్జదళకాంతిఁ ♦ గేలిసేసెడు మేని
పై స్వర్ణచేలము ♦ ల్లాభిలంగ
ఫలవదామధ సుధా ♦ కలశ రథాంగ శం
ఖముల రాజిలఁ జతు ♦ ష్కరములందు
మకుట కేయూర హా ♦ ర కదంబ నిస్స్యూత
నిరత రత్నప్రభ ♦ ల్నింగినిండ
శారద రాకాని ♦ శాకరు వెలివెట్టు
ముఖమునం బుండ్రంబు ♦ ముద్దులొల్క

తే॥ గీ॥ నబ్ధి ధన్వంతరి సమాఖ్య ♦ నవతరించి
వైద్యశాస్త్రప్రవక్తవై ♦ వఱలితహహ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 90

సీ॥ జాళువాబంగారు ♦ సరిగ కుచ్చెలలపై
నఖరాంశువుల్గాడి ♦ నాట్యమాడ
జిగివింంచు చిఱుతొడల్ ♦ స్వీయకాంతులనింపి
రహిఁ జెల్లువావడ ♦ రంగుమార్ప
పైఠాణిరవిక లో ♦ వలఁగులుకు గుబ్బచ
న్గవఁగాంచి మునివరు ♦ ల్గలతఁజెంద

మాటిమాటికిఁ గ్రుంగు ♦ గాటవుగా కటికటి
చలనంబు సురతతి ♦ శక్తినొంప

తే॥ గీ॥ భ్రూవిలాసంబు లంగజు ♦ న్వ్యజ్జగించ
నమృతమునుబంచ మోహిని ♦ వైతి వార !
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 91

సీ॥ జక్కవకవసతిగు ♦ సిక్కులంబుగాఁ గేరు
గబ్బిగుబ్బలసౌరుఁ ♦ గాంచునొకఁడు
వచ్చువిల్తునివాలు ♦ మచ్చరంబునఁ దోలు
మైఁ దీఁగపై డాలు ♦ మలయునొకఁడు
ముకురాలఁ గలపెంపు ♦ మొనసి పైకొని త్రెంపు
తళుక్కుఁజెక్కుల సొంపుఁ ♦ దలఁచునొకఁడు
కలహంసములకూఁతఁ ♦ దలఁకించఁ గల లేఁత
గిలుకుమెట్టెల మ్రోఁత ♦ కులుకు నొకఁడు

తే॥ గీ॥ ఇటులఁ జటులాత్ములై సుర ♦ ల్పటిమఁదూల
మోటు రక్కసిగుంపుల ♦ మాటలేల
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 92

సీ॥ పయ్యెదజారించి ♦ పల్లంటఁ గెమ్మోవి
నొక్కి సిగ్గిలి దైత్యు ♦ లుక్కుసెడఁగ
చక్కఁగూర్చుండుడీ ♦ చను దెంతునని కన్ను
లల్లార్చి యసురులు ♦ ల్లములఁ బొగడ

బావమఱందుల ♦ న్వాశ్వుల మధువొల్కఁ
బల్కి దనుజాలమేనఁ ♦ బుల్కలెగయ
కబరీభరంబుపైఁ ♦ గ్రాలు కేంట్లందోలి
రాత్రించరులకుఁ బే ♦ రాసఁగూర్చి
తే॥ గీ॥ సురలకమృతమ్ము వోసి యా ♦ సురులనోటఁ
దాల్చికొట్టితి దుమ్ము నీ ♦ తత్వమేమొ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 93

సీ॥ భావికాలవిశేష ♦ పరిశీలనము లేక
మనసు ధర్మంబుపై ♦ మనలనీక
తనకృత్యమును మెచ్చ ♦ దైత్యవరానీక
మవని రసాతలం ♦ బంట వీకఁ
ద్రోయ హేమాక్షు న ♦ ద్భుతలీలఁ బోనీక
కిటిరూపమునఁ ద్రుంచి ♦ పటిమవోక
దంష్ట్రాగ్రమున నిల్పి ♦ ధరనవమతిఁ దేక
ప్రీతి లోకములు భ ♦ రింపరాక
తే॥ గీ॥ మెలఁగునట్టులఁ జేసితి ♦ మిన్నువాఁక
తాల్పనకశేదు నీ స్వతం ♦ త్రంపుఁబోక
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 94

సీ॥ ఘనసటావిక్షేప ♦ మున వియత్తల చల
జ్జీమూతసంఘము ♦ ల్చెదరిపోల

ఆస్యసంజాత రో ♦ షాగ్నికీలా మాలి
కలు పర్వ భూనభో ♦ంతరము నిండ
అతితర చటులాట్ట ♦ హాస నినాదము
లఖిలగిరి గహ్వరం ♦ బుల ధ్వనించ
ప్రళయకాలాశని ♦ వ్రాత పాత కఠోర
చరణఘట్టనల ది ♦ క్కరులుతూల

తే॥ గీ॥ మనుజసింహాంబ వై పోరి ♦ కనకకశిపుఁ
ద్రుంచి ప్రహ్లాదు నిదఁ గృపఁ ♦ గాంచి తౌర !
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 95

సీ॥ లోకరక్షణ కార్య ♦ లోలమా దక్షిణ
కరతలంబునఁ గమం ♦ డలము మెఱయ
దక్షిణేతరమునం ♦ ధవళాతపత్ర పా
లాశదండద్యుతు ♦ లలరఁ జెలఁగ
రమణీయ యజ్ఞసూ ♦ త్రముఁగూడి పద్మాక్ష
మాలికశోభలం ♦ దేలియాడ
కటితటంబునఁ బీత ♦ కౌశేయముద్యద
ర్కసహస్ర కాంతిపై ♦ విసువుఁజూప

తే॥ గీ॥ నరిగి వంచించిబలిని ని ♦ ర్జరకులేంద్రు
నార్తిఁబాపిన వామన ♦ మూర్తివిగద
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 96

సీ॥ గతభవ సుకృత సం ♦ తతిఫలమున సురల్
రేణుకా జమదగ్ని ♦ మౌనివరుల
కన్నసుతుండవై ♦ యఖిల వేదాంత వి
ద్యారహస్యములెల్ల ♦ నధిగమించి
వల్కలాజిన జటా ♦ భారమూనియు ఖడ్గ
శర చాప ధరుఁడవై ♦ క్షాత్రమొంది
పటుతరాహంకార ♦ కుటిల చక్రాంశ సం
భవుఁ గార్తవీర్యు దు ♦ ర్భరశరాళి
తే॥ గీ॥ నొంచి బాహులు వేయి ఖం ♦ డించి మించి
ప్రతిన నెఱవేఱఁ జేసితో ♦ పరశురామ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 97

సీ॥ బ్రహ్మాది దేవతా ♦ పటల యాచ్ఞాదైన్య
ముమ బోనడంప శ్రీ ♦ వనజబాంధ
వాన్వయంబున దశ ♦ స్యందనాత్మజుఁడవై
ధూర్జటి విల్లున్మి ♦ తోయజాక్షి
జానకిం గైకొని ♦ జగదపకారులౌ
ఖర దూషణాది రా ♦ క్షసులఁ ద్రుంచి
వనచరావళిఁ గూడి ♦ వార్ధిబంధించివై
శ్రవణుఁ బుత్రామాత్య ♦ సకలబంధు
తే॥ గీ॥ యుతముగాఁ గూల్చి త్రిభువన ♦ హితము నెఱపి
రక్తి నేలితి జీవులఁ ♦ రామభద్ర

మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 98

సీ॥ రైవతరాజాధి ♦ రాజకన్యాకామ
తనుజితేందు మృణాళ ♦ ధవళధామ
అతిదుష్ట ధేనుకా ♦ ఖ్యాక దైత్యవిరామ
రమణీయ సుగుణ వా ♦ రాసిసోమ
వినుత సత్యాచార ♦ ఘనవాహినీసీమ
నీరజరిపువంశ ♦ నృపలలామ
రోహిణీ హృదయ స ♦ రోజ నిత్యక్షేమ
హత పాపనికర క ♦ ల్యాణనామ

తే॥ గీ॥ అభవ నిన్నెడి మేమెటు ♦ లైనఁబోము
పరమకృపఁ గాంచు మము బల ♦ భద్రరామ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 99

సీ॥ కమనీయ శంఖ చ ♦ క్ర గదాసి శార్ఙ్గ కీ
లిత చతుర్బాహు సం ♦ భృతుఁడవౌచు
మంజుల కోటీర ♦ మహిత కౌస్తుభరత్న
హారాంగదాది భూ ♦ షాళితోడ
నుదయించి వసుదేవు ♦ సుదతియౌ దేవకీ
సతికి మాయామాను ♦ షత్వమొంది
వర్ధిల్లి వ్రేపల్లె ♦ వాడ నందునియింటఁ
గంసాది దుష్టరా ♦ క్షసులఁ గూల్చి

తే॥ గీ॥ నిరపి పార్థునితో మైత్రి ♦ నిఖిలలోక
పాలనముఁ జేసితౌర గో ♦ పాలకృష్ణ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 100

సీ॥ నిగమచోదితకర్మ ♦ నిష్ఠాగరిష్ఠులౌ
నసురు లాత్మతపోబ ♦ లార్జితములు
వివిధదేవాస్త్ర ♦ వేగవంతములయో
రజతతామ్రమయపు ♦ రములచేత
నఖిలలోకంబుల ♦ కహరహంబతితర
వ్యథఁగూర్చుచుండఁద ♦ న్నిధనమునకుఁ
గీలెఱుంగుచు జిన ♦ బాలుండవై పుట్టి
యపధర్మ్యములెల్ల ♦ నరసిచెప్పి

తే॥ గీ॥ వేదబాహ్యులఁ జేసి దు ♦ ర్భేద్యులైన
బుధవిరోధులఁ గూల్చితో ♦ బుద్ధరూప
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 101

సీ॥ కలియుగాంతమున శ్రీ ♦ కలితమౌ శబలాఖ్య
పురమునం బ్రాహ్మణ ♦ కులమునందు
నఖిలకళావిదుం ♦ డౌ వారివ్రతునకు
దేవప్రథయను స ♦ తీలలామ
యందు జన్మించి నీ ♦ వంది సర్వసురసర్వ
నతుఁ దులితజవో ♦ ద్ధతులు కల్గి

వినతాతనూజాంశ ♦ మునఁబుట్టి పెంపొందు
హయవతంసమునెక్కి ♦ హొయలు మీర
తే॥ గీ॥ వయువిదూరుల నెల్ల నీ ♦ నందకమను
ఖడ్గమునఁ ద్రుంచనుంటివే ♦ కల్కిమూర్తి
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 102

సీ॥ సర్వలోకవిశాల ♦ సౌభాగ్యధాత్రి శ్రీ
భార్గవినీయురో ♦ భాగమందు
బ్రహ్మహత్యాదిదు ♦ ర్భగపాపపశ్యతో
హరసురాపగ భవ ♦ స్ఫురణమందు
సకల సృష్టివితాన ♦ సహజపాండిత్య వి
పుణుఁడబ్జజూని నీ ♦ బొజ్జయందు
నఖిల రక్షస్స్థితి ♦ ణాత్త వైభవ శంఖ
చక్రముల్ హస్తాంబు ♦ జంబులందుఁ
తే॥ గీ॥ గోరివివసించ నట్టి నీ ♦ కొలువ్వనొందు
టరయ భైషజ్యమహా భవ ♦ హరణమందు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 103

సీ॥ పరమ భాగవతో త్త ♦ ముల నిరసించి త్వ
త్ప్రతిమలఁగని నంత ♦ తము హసించి
పరదారలందాత్మఁ ♦ దిరముగునటుఁజేసి
నిగమార్థములనెల్ల ♦ నీటఁగల్పి

సజ్జనావళి కాత్మ ♦ సంతోషముం గూర్చి
మధుసేవయుం దెప్పు ♦ మనసుఁ జేర్చి
మైత్రితోఁ దనకూర ♦ మండలముం గూడి
యాచార ధర్మంబు ♦ లసలె వీడి
తే॥ గీ॥ మేరమీఱిన యయ్యజా ♦ మిళు మనిచితి
నన్ను గృపఁ జూడ భరమయ్యె ♦ నా మహాత్మ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 104

సీ॥ హృదయంగమంబౌచుఁ ♦ దుదముట్టునట్టి ల
క్ష్మీ రసోల్లసిత భా ♦ షితము వీడి
అంజలిబద్ధులై ♦ యభినుతించుచునున్న
విధి వామదేవుల ♦ నీవు డనాడి
నిరత కింకరభావ ♦ నిష్ఠుఁడౌ నహిరాజు
పైనుండిదిగి ప్రేమ ♦ భరముఁ గూడి
సనకాది యోగి హృ ♦ త్సరసిజస్థితికి ను
ద్ధానప్రబంధము ♦ లడిమి పాడి
తే॥ గీ॥ అరిగి దాసులనేలు నీ ♦ యఖిలసమయ
ముల నవాజ్ఞాతు మామీఁద ♦ వలదు పేతు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 105

సీ॥ వాధయామున విప్ర ♦ నారాయణులమీఁదఁ
గలకృపామృతవింత ♦ [illegible]

శ్రీపరాంకుశవిష్ణు ♦ చిత్తకూరేశులం
జూచినచూడ్కి నన్ ♦ జూడరాదె
ధరణిఁగాసారభూ ♦ తభ్రాంతయోగుల
సరసినరీతి న ♦ న్నరయరాదె
పరకాలతిరుపాణి ♦ కులశేఖరులయెడ
నుంచినదయఁగొంత ♦ పంచరాదె

తే॥ గీ॥ బుద్ధితెలిసినదాది యీ ♦ పూటవఱకు
వేఁడుకొనుచుండునడియేని ♦ తోడవాదె
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 106

సీ॥ సర్వతంత్రంబులం ♦ జాలిన గ్రంథము
ల్విరచింపఁబూనిన ♦ వేళలందు
కడుబీద కైశ్వర్య ♦ మిడనెంచి మనమున౯
దీక్షవహించిన ♦ దినమునందు
ప్రతివాదిజనవచో ♦ ద్ధతినదల్చుచు దిగ్వి
జయలక్ష్మిఁ గైకొన్న ♦ సమయమందు
కోలాహలునిశక్తిఁ ♦ దూలించి బహువిధ
లీలలంబ్రకటించు ♦ కాలమందు

తే॥ గీ॥ నేన నీవని పలుకుచు ♦ నిగమశేఖ
రార్యపై నిల్పినట్టి ద ♦ యంగనఁగదె
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 107

సీ॥ పాషాణముం బాద ♦ పంకేజరజముచేఁ
బ్రమదఁగాఁ జేసిన ♦ ప్రభుఁడవీవు
త్రయికినపఖ్యాతి ♦ దలఁగ రాలను సాగ
రంబునందేల్చిన ♦ రాజవీవు
గోపాలకానీక ♦ గోవత్సరూపముల్
గొని వినోదించిన ♦ ఘనుఁడవీవు
ఎన్నఁడో మృతినొంది ♦ యున్న కుఱ్ఱలఁదెచ్చి
ద్విజునకిచ్చిన మహా ♦ విజయివీవు

తే॥ గీ॥ అట్టి నీకెంతపని మాదీ ♦ యాంతరంగ
తాపములవార్చి దరిజేర్చి ♦ తగభరింప
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 108

సీ॥ అఖిలలోకైక మో ♦ హనశీలమౌ కాంతి
తనువుపైఁ జెలరేఁగి ♦ తాండవింప
ప్రత్యూష సూర్యప్ర ♦ భాపంక్తిఁ దలఁకించు
హొంబట్టు శాల్వపై ♦ హొయలుమీఱ
ఆలోల నీలాల ♦ కాంతరంబున ముఖాం
భోరుహద్యుతులంబు ♦ జారిఁగెల్వ
ఘనసార కస్తూరి ♦ కామిళచ్చందన
సార సౌరభము నిం ♦ డారఁబర్వ

తే॥ గీ॥ వృషభ గజ సింహ గతులతో ♦ వేదవేద్య
రమ్మ మాయింటికిపుడు భ ♦ ద్రమ్ములిమ్మ

మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 109

సీ॥ చక్రి నీసాన్నిధ్య ♦ సౌఖ్యమబ్బిన నేను
వైరులఘాటికై ♦ వగవనేల
ప్రహ్లాదనుత భవ ♦ ద్భజనమబ్బిన నేను
భూతవైద్యులకునై ♦ పోవనేల
శ్రీశ యుష్మద్ధ్యాన ♦ లేశమబ్బిన నేను
సిరులకై యొకని యా ♦ చింపనేల
శౌరి నీ కైంకర్య ♦ సారమబ్బిన నేను
మనుజుల కొలువుకై ♦ మసలనేల

తే॥ గీ॥ నీ సమర్చనమబ్బిన ♦ నేద్విరేఫ
వర్ణ! వైద్యులచే వెత ♦ ల్పడఁగనేల
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 110

సీ॥ దాసజనాపాయ ♦ దర్వీకరావళి
గారుడమణివహో ♦ నీరజాక్ష
చకిత గోపీనేత్ర ♦ చాతక సంఘాత
జలధరమణివహో ♦ కలుషహరణ
భైష్మీ కుచద్వంద్వ ♦ భాసమానైక వి
భూషామణివహో ము ♦ ముక్షువినుత
సకలలోకవిశాల ♦ సౌందర్యసముదయ
ముద్రామణివహో స ♦ ముద్రశయన

తే॥ గీ॥ దేవకులమౌళిమణివహో ♦ దీనబంధు
కమ్మ రత్నామణివి మాకు ♦ సమ్మదమున
మధుమదనిరాస కోటిమ ♦ స్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 111

సీ॥ ప్రాకులలోఁ జేవ ♦ మాడ్కి శిలాతతు
లందు వెగ్గొందు లో ♦ హంబుకీతి
లోకంబులో జీవ ♦ లోకంబులోనుండి
యెందుఁగానంబడ ♦ కెల్లవేళ
లనలముతరువునం ♦ దావిర్భవంబందు
తెరఁగునదధినుండి ♦ కలఁగుఘృతము
కరణిమానసములో ♦ నరయఁగ మానీంద్రు
లకుఁ బొడసూపుదు ♦ వ కుటిలాత్మ

తే॥ గీ॥ అట్టి నిన్నిట్టి దర్చన ♦ ధ్యానయోగ
శూన్యచిత్తుండ నేనెట్లు ♦ చూతునకట
మధుమదనిరాస కోటిమ ♦ స్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 112

సీ॥ నిరతము నీపాద ♦ నీరేజయుగము నే
గుడిఁజేసి మనమునం ♦ గొల్వనైతి
శ్రీతులసీదళాం ♦ చిత పుష్పమాలికా
తతి నినుఁ బూజింపఁ ♦ దలఁచనైతి
భవదాలయముఁ జేరి ♦ భక్తితోఁ జల్మాజు
సాఁగిలఁబడి మ్రొక్కఁ ♦ జాలనైతి

త్వద్దివ్యవిభవాప ♦ తారకథాసుధా
సారము నొకయింతఁ ♦ గ్రోలనైతి
తే॥ గీ॥ కుటిలకర్ముని నన్ను నీ ♦ వెట్టుల చేరఁ
దీసి పాలింతువో స్వామి ♦ తెలియదేమి
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 113

సీ॥ వితతధర్మాధర్మ ♦ విఞ్ఞానశూన్యుఁడం
చని నన్ను విడకో ♦ వనజనాభ
లోభ మోహాది సం ♦ క్షోభితుం డితఁడంచుఁ
గినియకు ననుజూచి ♦ దనుజవైరి
వందనార్చన దాస్య ♦ భావ వర్జితుఁడు వీ
డని యుపేక్షింపకు ♦ కనకచేల
ద్వయ మంత్రతత్వ ని ♦ ర్ణయ విధురుండటం
చు ననూయనొందకు ♦ ఘనఘనాంగ
తే॥ గీ॥ దోసఁగులన్నియు నేటితోఁ ♦ దొలఁగఁద్రోసి
వనటఁ గూర్పకు మింకను నీ ♦ వాఁడనైతి
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 114

సీ॥ నీపదాబ్జములపై ♦ నిచ్చలు మన్మనః
పుష్పంధయమునుంచఁ ♦ బూనుమయ్య
భవదీయ పాద స ♦ పర్యా నిరతులతోఁ
గారవొప్ప మైత్రిఁ జేఁ ♦ గూర్పుమయ్య

నిఖిలకాలములందు ♦ నిబిడమౌ సర్వభూ
తదయఁ బ్రసాదించి ♦ తనుపుమయ్య
కలనైన నస్మృతవా ♦ క్కులకు లోఁగాక మ
ద్రసన వర్తిలుమార్గ ♦ మొసఁగుమయ్య
తే॥ గీ॥ వెతకినను నాకు దిక్కు నీ ♦ వేగదయ్య
మామకీనాపరాధము ♦ ల్మఱచుమయ్య
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 115

సీ॥ అతివిచిత్రచ్ఛాయ ♦ లాకసంబును రాయఁ
గటితటంబున స్వర్ణ ♦ పటముఁ బూని
ప్రాగద్రిశిఖఁ జేరు ♦ భానుబింబముఁ గేరు
మణికిరీటము శిరం ♦ బున ఘటించి
వజ్రచాపము బెట్టు ♦ వలదనిపోగొట్టు
భూషలు మేనిపైఁ ♦ బొదలఁ జేసి
అన్యోన్య సౌభాగ్య ♦ జన్య గౌరవ లస
చ్ఛ్రీవత్స కౌస్తుభ ♦ శ్రీ ధరించి
తే॥ గీ॥ నీవు నాస్వప్నముననిల్చి ♦ నిన్న రేయి
"ప్రాప్నుహీప్స్తాని" యంటివా ♦ ల్పరమపురుష
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 116

సీ॥ దేహిమే సతతం త్వ ♦ దీయ పాదధ్యాన
తరణిం భవార్ణవో ♦ త్తారణాయ

నిక్షేపమయి శ్రియం ♦ చిరరాంహి యాచక
వార మనోరథ ♦ పూరణాయ
శక్తింప్రయచ్ఛము ♦ త్వాంతస్థితేరద్య
వైరివర్గ ద్రోహ ♦ వారణాయ
తత్వంప్రసీద మే ♦ త్రయ్యాః పరంహ్యాది
త్వద్దివ్యరూప ని ♦ ర్ధారణాయ
తే॥ గీ॥ మమ భవభవాంతరాఘౌఘ ♦ మారణాయ
క్రూరతాంహర ద్రాగ్బుధ ♦ పారణాయ
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 117

సీ॥ శుభమంగళము భవ ♦ ద్విభవంబునకు శక్ర
కముఖోద్భవేశ్వరా ♦ ద్యమరవినుత
జయమంగళము భవ ♦ త్సదమలగుణరాశి
కనవరతంబు న ♦ వాంబుజాక్ష
సన్మంగళము భవ ♦ త్క్షపిత దానవచక్ర
చక్రాయుధమున క ♦ వక్రశౌర్య
ఘనమంగళము భవ ♦ ద్వనదనీలశరీర
కాంతికిఁ గరుణార ♦ సాంతరంగ
తే॥ గీ॥ నిత్యమంగళ మానంద ♦ నిలయమునకు
దివ్యమంగళ మభవ నీ ♦ దేవికెపుడు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 118

సీ॥ ఆభీరసుదతి పా ♦ లారగించిననాటి
పమ్మిన కౌతూహ ♦ లమ్ముతోడ

మహిఁ సుదాముని పువ్వు ♦ మాలలందిననాటి
గురుకృపోదిత సమా ♦ దరముతోడ
అల కుచేలుని చేతి ♦ యటుకులు దినునాటి
సదమలకరుణార ♦ సంబుతోడ
సరగున విదురునో ♦ గిరము సాపడునాటి
నిరుపమ వాత్సల్య ♦ భరముతోడఁ
తే॥ గీ॥ గూడి యీశతకమ్ముఁ గై ♦ కొనుముతండ్రి
వచ్చిరానట్టి సుతుభావ ♦ మెచ్చునట్లు
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 119

సీ॥ వసుధ శ్రీమద్భార ♦ ద్వాజమౌనీంద్రగో
త్రార్ణవ పారిజా ♦ తద్రుమాయ
మానుఁడై బుధశీత ♦ భానుఁడై చెలువొందు
శ్రీరామదేశిక ♦ శేఖరునకు
లలిత సద్గుణవల్లి ♦ లక్ష్మీనరసమాంబ
కును నేఁ దృతీయ సం ♦ దనుఁడ వినుత
సత్ప్రోక్త సూత్రాను ♦ సరుఁడ రామానుజా
హ్వయుఁడ యుష్మత్పాద ♦ వనజరతుఁడ
తే॥ గీ॥ భక్తి నీశతకమ్ము నా ♦ శక్తిఁ గొలఁది
కూర్చి యొసఁగితి దేవర ♦ గుణములెంచి
మధుమదనిరాస కోటిమ ♦ న్మథవిలాస
శ్రితమనోవాస జయజయ ♦ శ్రీనివాస 120

పరిసమాప్తము

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

—* తప్పొప్పుల పట్టిక. *—

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	9	దీర్ఘ	దీర్ఘ
3	17	కోటిమ◆మన్మ	కోటిమ◆న్మ
4	6	కొఁఁడి	కొలఁది
5	8	మఖరి	ముఖరి
9	20	నగరిని	నగరని
14	10	గింలి◆పూ	గించి◆పూ
15	16	తథ్ణ	తత్తణ
16	10	వలకురే	సలురే
19	15	తాలిక	లౌకిక
20	8	నమంజే	నమూంజే
21	19	స్వల్పఁ	స్వల్పుఁ
22	18	చఁ◆జైను	చఁ◆జైకు
24	5	మద్దిడ	మూద్దిడ
,,	10	ఖం◆ఖండింప	ఖ◆డింప
32	10	బఁడబై◆	బండఁబై◆
35	8	చోత్రజి	చోరజి
39	1	మఁగొంగు	మూఁగొంగు
42	20	కఁమా	హాఁమా
,,	21	విషత	విమత
,,	22	కలహా	ములహా
44	21	దాడికి	ధాటికి
45	5	ణముఁ	ణముఁ
47	7	మహాము	మహాము
,,	8	గరము	గరము
,,	11	క్రముఁదు	క్రమ్ముఁదు
54	7	రథాంగ	రథాంగ
59	6	రాసిసో	రాశిసో
61	22	మార్గ	మార్గ
62	1	సంతా	సంతా
64	10	దరిజే	దరిఁజే
,,	16	కాల్వపై	కాల్వపై